1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | జనవరి 31. 2025 | www.navatelangana.com

శిశు మరణాలు రేటు తగ్గించాలి : కలెక్టర్



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మినీ సమావేశ మందిరంలో శిశుమరణాల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.శిశుమరణాలు తగ్గించుటకుగాను స్త్రీ గర్భిణీగా ఉన్నప్పటి నుంచి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మేనరికపు వివాహాలు చేసు కోక పోవటం మంచిదని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క గత కాన్పుల వివరాలు తీసుకోవాలని,రక్త పరీక్షలు నిర్వహించి వారి యొక్క స్థితి గతులను అంచనా వేసి నాణ్యమైన పోషకాహారం అందించాలన్నారు.ఆంగన్‌వాడీ కేంద్రాలను సంప్ర దించాలన్నారు. గర్భిణీ స్త్రీలను చెకప్ చేసి సరైన సమయానికి వైద్యం అందించాలని డాక్టర్లలకు సూచించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ,జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారిణి డా.పద్మజ,జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరం టెండెంట్ డా.సంపత్ కుమార్,డిప్యూటీ డిఎంహెచ్.ఓ డా శ్రీధర్ రెడ్డి, స్త్రీ వ్యాధుల నిపుణులు,పి.హెచ్.సి.డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును మరిచారా..?

- లక్ష్మీదేవి పల్లిని మరచి డిండి ప్రాజెక్టుకు నిధులు ?
- 2017 లోనే ఆమోదం తెలిపిన ప్రభుత్వం
- ఉల్పురా శివన్న గూడెం దగ్గర వేలాది ఎకరాల నీటిముంపు
- ఆందోళనలో రైతాంగం

డీండీ ఎత్తిపోతల పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేయాల్సిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును వదిలి డిండి ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం పట్ల అనేక విమర్శలు వస్తున్నాయి. ప్రాజెక్టు పనులకు రూ.1800 కోట్లు కేటాయించి మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల నిర్వాసిత రైతులు పలు పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ద్వారా ఉమ్మడి మహబూబూబ్‌నగర్ జిల్లాలో ఎండబెట్టి డీండికి నీరు ఎలా ఇస్తారని మాజీ మంత్రులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం డీండీ రిజర్వాయర్ పై వెనక్కి తగ్గకపోతే ఈ ప్రాంత రైతుల చేత ఆందోళన చేపడతమని హెచ్చరిస్తున్నారు.నల్లగొండ జిల్లాకు సాగు తాగునీరు అందించే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఉండగా పాలమూరు రంగారెడ్డి ద్వారా నీటిని తరలించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

నవతెలంగాణ -మహబబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి



శ్రీశైలం నుంచి రోజుకు 0.5 టీఎంసీల నీటిని 60 రోజుల పాటు పంపింగ్ చేసి 30 టీఎంసీల నీటిని డీండికి మళ్ళించాలని డిండి ప్రాజెక్టు పథకాన్ని రూపొందించారు.ఈ పథకం ద్వారా నాగర్‌కర్నూల్ తో పాటు నల్లగొండ జిల్లాలో 3లక్షల 41వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని 2017లో అప్పటి ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. మొదట 6150 కోట్ల కు పరిపాలన అనుమతులు సైతం ఇచ్చింది. శ్రీశైలం నుంచి నీటిని డీండీకి మళ్లించాలని ఈ పథకం ఉద్దేశం. రోజుకు ఒకటిన్నర టీఎంసీల నీటిని పంపింగ్ చేయాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని పాలమూరు రంగారెడ్డిని రూపొందించారు. పాలమూరు రంగారెడ్డి లో భాగంగానే డిండి ఎత్తిపోతల పథకాన్ని రూపొందించడం పలు విమర్శలకు తావిస్తోంది. రిజర్వాయర్లు హెడ్ వర్క్స్ ఏ ప్రాంతంలో అని ఇంకా నిర్ధారణ కాకపోయినప్పటికీ సర్వే పనులు జరుగు తున్నాయి. మొదట నార్లాపూర్ నుండి నీటిని మళ్లించాలని నిర్ణయించిన ఆ తర్వాత ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని మళ్ళించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. వనపర్తి జిల్లాలోని ఏదుల వద్ద ఉన్న వీరాంజనేయ రిజర్వాయర్ సమీపంలో హెడ్ రెగ్యులేటర్ నిర్మించి అక్కడి నుంచి డీండికి నీటిని మళ్లీస్తారు. 2.525 కిలోమీటర్లు ఓపెన్ కెనాల్ 16 కిలోమీటర్లు స్వరంగం 3.25 కిలోమీటర్లు ఓపెన్ కెనాల్ తవ్వాల్సింది. ఆ తరువాత 5.4 కిలోమీటర్లు డీండి వాగు ద్వారా ఉల్పర సమీపంలోని ఫోర్త్ రెడ్డి పోల్ వద్ద నిర్మించే బ్యారేజీకి మళ్లించి డిండి రిజర్వాయరుకు నీటిని అందిస్తారు.ఇప్పటికే 394 కోట్లతో కాల్వ తవ్వేందుకు ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. బ్లాస్టింగ్ చేయడం వలన వ్యయం పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో మొదటి నుంచి ప్రదర్శిస్తుంది. నార్లాపూర్ దగ్గర అప్రోచ్ కెనాల్ చేస్తామని ప్రకటించిన నాటినుంచి నేటి వరకు అనేక వివాదాలలో పాలమూరు రంగారెడ్డి పోతల పథకం మునిగి తేలుతుంది.కోర్టు కేసులు టన్నెల్ నిర్మాణ పనులలో అనేక వివాదాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చివరి లిఫ్టు లక్ష్మీదేవి పల్లిని వదిలి డిండి రిజర్వాయరుకు నీరు ఇవ్వడం జిల్లా ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది ముందు లక్ష్మీదేవి పల్లి పనులు మొదలుపెట్టిన తర్వాతనే దిండి రిజర్వాయర్

డీండీ ప్రతిపాదనలు వెంటనే విరమించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంత్రి ఆమోదించిన డిండి ప్రాజెక్టు. ప్రతిపాదనలను వెంటనే విరమించు కోవాలి.జిల్లాలోని మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ప్రాజెక్టుపై సీఎం తో మాట్లాడి పనులు నిలిచేలా చర్యలు తీసుకోవాలి. రైతాంగానికి ఆగ్రహం రాకముందే విధానపరమైన ప్రకటన చేయాలి. లేనిచో ఆందోళన చేపడుతాం.

నాగం జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రి

నీటి కొరత ఏర్పడుతుంది

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుసంధానంగా డీండీ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సాగు తాగునీటి సమస్య ఏర్పడుతుంది. రిజర్వాయర్ వెడల్పు వల్ల అనేక మంది రైతులు నిర్వాసితులవుతున్నారు. ఈ జిల్లాకు నష్టం కలిగించే సాగునీటి ప్రాజెక్టులను మేము వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డీండీ ఎత్తిపోతల పథకాన్ని ఉపసంహరించుకోవాలి.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్ కర్నూల్

పాఠశాల సెటర్లు
రిటెండర్ వేయాలని

రాస్తారోకో



నవతెలంగాణ-మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల కేంద్రంలో బాలుర పాఠశాల సంబం ధించిన గత 26ఏండ్ల క్రిందట సెటర్ల లొ వ్యాపారం చేసుకు ంటున్నారు.గ్రామంలో నిరుద్యోగులు అధికంగా ఉండడంతో రిటెండర్ వేసి కొత్తవారికి అవకాశం కల్పించాలని గతంలో అధికారులు వ్యాపారస్తులకు నోటీసులు ఇచ్చి ఈనెల21న ఎంఈఓ రాజు నాయక్, పోలీసుల ఆధ్వర్యంలోసెటర్లు మూయించారు.తిరిగి వ్యాపా రస్తులు...అధికారులను లెక్కచేయకుండా అధికారుల ఆదేశాలను ధిక్కరించి...గురువారం సెటర్లు యధావిధిగా తెరవడంతో గ్రామస్తులు మహబూబ్నగర్ సించోలి రోడ్డుపై ఆందోళనకు దిగారు. పోలీసులు కలగజేసుకొని వారిని సముదాయించి ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాపర్టీలను ఆక్రమిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : సీపీఐ(ఎం)



మిడ్జిల్ : ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూము లను ఆక్రమిస్తున్న వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని , పేదల పక్షాన సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ .రాములు అన్నారు. మండల కేంద్రం లో రెయిన్బో వెంచర్లు 10 శాతం భూమిని క్రికెట్ గ్రౌండ్కు కేటాయించాలని డిమాండ్ చేశారు. తహ సీల్దార్ కార్యాలయం ఎదుట క్రికెట్ క్రీడాకారులు నిర్వహి స్తున్న ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.2026, 27 సంవత్స రంలో సర్వే నెంబర్లలో 217,218, 219,220, 221, తదితర నెంబర్లలో 38 ఎకరాల్లో గ్రామపం చాయతీ వెంచర్ చేశారు. ఈ వెంచర్లలో గ్రామప ంచాయతీకి 10 శాతం భూమి కేటాయించాలని నిబంధన లున్నాయన్నారు.కానీ కొంతమంది దళా రులు గ్రామపంచాయతీకి 10శాతం భూమిని ఇవ్వ కుండా,గ్రామపంచాయతీ కేటాయించిన భూమిని ఇవ్వ కుండా ఇస్తానుసారంగా జిపి లేవటు చేయ డంతో పేదలు కొన్న ప్లాట్ ను కూడా దళారుల సహకారంతో అధికారులు సాయంత్రం భూమిని అగ్రికల్చర్ గా భూమిక చూపించడం సిగ్గుచేటని విమర్శించారు. మిడ్జిల్ క్రీడాకారులు చేస్తున్నా మహా ధర్నా న్యాయమైనది నన వారి పక్షాన సీపీఐ(ఎం) పూర్తిగా మద్దతు ఉంటుందన్నారు.క్రీడాకారుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరి ంచారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, మండల జేఏసీ కన్వీనర్ మామిడి భాస్కర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ, క్రీడాకారులు రవీందర్, రైతు సంఘం నాయకులు ,మధు, రాఘవేందర్, క్రీడాకారులు , గోపాల్, శివ, పవన్ వెంకటేష్, కిషోర్, రామకృష్ణ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

మారకద్రవ్యాలకు యువత బానిస కావద్దు : ఎస్పీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మారకద్రవ్యాలు వాడడం వలన యువత జీవితాలు చిన్నబిన్నం అవుతు న్నాయని ఎవరు వాటికి బానిస కావద్దని జిల్లా ఎస్పీ డి జానకి సూచిం చారు. గురు వారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మాదక ద్రవ్యాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, బాలికల రక్షణ (షీ టీం) అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లా డుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, మన దేశ ప్రగతికి ఇది ఒక ప్రధాన అడ్డంకిగా మారుతుందన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. వాటి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించారు.ఎవరైనా వేధిస్తే వెంటనే మీ దగ్గరలోని పోలీసులకు లేదా జిల్లా పోలీసు హెల్ప్‌లైన్ నంబర్ 8712659365 ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ట్రాఫిక్ డిఎస్పీ సుధర్శన్, డిసిఆర్బి డిఎస్పీ రమణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ జి. మోహన్ బాబు, 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పాయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, భరోసా ఇంచర్జి విమెన్, సుజాత, కళాశాల ఇతర అధ్యాపకులు, ఎం.సుధీర్ కుమార్, ఆఫీసర్, షీ టీం సిబ్బంది, పోలీసు కళాబృందం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలను నిండా ముంచిన కాంగ్రెస్: మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ- గండీడ్

ప్రజలను రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని మాజీ పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెంట్యా నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ప్రజలకు 420 బూటకం హామీలను ఇచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చడం లేదని వారు తెలిపారు.ఇటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని ప్రజలే వారికి గుణపాఠం చెప్తారన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులకు ఇచ్చిన ప్రజలకు ఇచ్చిన హామీలను సక్రమంగా నెరవేర్చాలని వారన్నారు.ఫిబ్రవరి 1నకులకచర్ల మండలానికి విచ్చేస్తున్న కేటీఆర్ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి గండీడ్ మండల నాయకులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి మాజీ సర్పంచ్ వెంకటయ్య.దేశ పల్లి మాజీ సర్పంచ్ రఘు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డి శ్రీనివాసులు. బుడ్డ కిష్టయ్య,శ్రీను, కిష్టారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'మహిళలను చైతన్యవంతులు చేయడమే మా లక్ష్యం'

నవతెలంగాణ-బాలానగర్

మహిళలను చైతన్యవంతులు చేయడానికి ప్రభుత్వం లక్షల కొద్ది రుణం చేయడం జరుగుతుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ది రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్ అన్నారు. గురువారం బాలానగర్ ఆధ్వర్యంలో 14 మహిళా సంఘాలకు గాను 2.14 కోట్ల రూపాయల చెక్ ఇచ్చారు. ముఖ్య అతితులుగా స్టేట్ బ్యాంక్ రీజినల్ స్టేట్ బ్యాంక్ ఏ డి బి రీజినల్ మేనేజర్ అనిల్ కుమార్, బ్యాంకు రీజినల్ మేనేజర్లు శ్రీనివాస రావు, అనిత, శ్రీధర్ గౌడ్, మండల అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ రెడ్డి, డీపీఎం సలోమి, ఏపీఎం నాగరాజు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌లో టేస్టీ ఫుడ్ పెస్టివల్-2025"

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ ఎన్టిఆర్ మహిళా డిగ్రీ) ,పీజీ.అటానమీస్ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం టేస్టీ ఫుడ్ పెస్టివల్-2025" పేరుతో సౌత్ ఇండియన్ వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు.వివిధరకాల ఆహార పదార్థాలను స్టాల్స్‌లో పెట్టడంతో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది వీటి రుచి చూశారు. విభిన్న ప్రదేశాల ఆహారపు అలవాట్లు, రుచులను తెలుసుకోవడానికి ఈ కార్య క్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పీజీ కో. ఆర్డినేటర్ డాక్టర్. యం. ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర) ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ ఇంకా అనేక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆహారపదార్థాల ప్రాధాన్యత గురించి తెలియ జేయడానికి ఫుడ్ ఫెస్టిచల్ దోహద పడతాయన్నారు. విద్యార్థినిలు ప్రదర్శించిన వివిధ రకాల వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మఅనురాధ, అమీన ముంతాజ్ జహాన్, మైక్రో బయాలజి విభాగాధిపతి డాక్టర్. జె. శ్రీదేవి, జంతుశాస్త్ర అధ్యాపకులు నసీమ్ భాను, శ్రీలత, ఆసియా బేగమ్, అదిబాతాజ్, వెంకటరమణమూర్తి, డాక్టర్. సి.హెచ్. శివప్రసాద్, కె.మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ వర్ధంతి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహాత్మాగాంధీజీ అడుగుజాడల్లో నడుద్దామని డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్ అన్నారు. మహాత్ముడి వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రం అశోక్ టాకీస్ చౌరస్తాలో గురువారం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మూడా చైర్మెన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, బెక్కరి మధు సూదన్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు వసంత, మీడియాసెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు షబ్బీర్, ఫయాజ్, సాయిబాబా, అజ్మత్ అలీ, నాగరాజు, రాములు యాదవ్, అవేజ్, ఫహీం,ఫక్రు,శ్రీను పాల్గొన్నారు.

మిడ్జిల్ : గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షులు సత్యం గుప్తా, నాయకులు రాజేశ్వర్, గౌసు, ఉస్మాన్, విజయ్, నరసింహగుప్తా, యాదగిరి,తిరుపతి సంపత్ కుమార్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నవాబ్‌పేట:జాతీయ లెప్రసీ నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకొని నవాబ్ పేట మండల కేంద్రములోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గాంధీ చిత్రపత్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారితో లెప్రసీపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాలమ్మ ,శ్రీనివాస్ ,శరభలింగం ,రాఘవేందర్, విజయమ్మ,బవాని సింగ్, శ్రీనివాసులు, వాహబ్, శారధ ,శకుంతల, పుష్ప, ఆశాలు పాల్గొన్నారు.

ఇచ్చిన 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ : మాజీ మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు 420 హామీలు ఇచ్చి ప్రజలను ప్రజలను మోసం చేస్తుందని మాజీ



మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. గురువారం గడియారం చౌరస్తా దగ్గర మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ అధికారం చేపట్టి 420 రోజులలో రైతులు, సామాన్య ప్రజలను ఎవరిని కదిలించిన ఆవేశం, ఆవేదనతో వాళ్ళ బాధప డుతున్నారన్నారు.కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, సహకార సంఘము డైరెక్టర్ రవీందర్ రెడ్డి, పార్టీ పట్టాన అధ్యక్షులు శివరాజ్, సీనియర్ నాయకులు చెన్నయ్య, పటేల్ ప్రవీణ్ కుమార్, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, అహ్మాదుద్దీన్, పాల సతీష్, జంబులయ్య, ఇమ్రాన్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులైన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలలో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి అన్నారు.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాన్సస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు గురు వారం...మండల కేంద్రంలో నిరసనగా కాంగ్రెస్ పాల కులకు హామీలను అమలు చేసే బుద్ధి ప్రసా దించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజేశ్వర్, కిరణ్ కుమార్ రెడ్డి,రఘు యాదవ్, నాయ కులు బోయిని రాజు,రామ్ రెడ్డి,సాయి రెడ్డి, మక్బుల్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సభ్యుల ఎంపిక

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ గ్రామ పంచాయతీ ప్రజలు అందరికీ గౌరవ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మా పై నమ్మకం ఉంచినందుకు గురువారం నూతనంగా ఎన్నుకోబడిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పుట్టల జంగయ్య యాదవ్ మామిళ్ళ గోవర్ధన్ ,కళ్లెం యాదయ్య,కటిక శ్రీలత ,చాపల శారద కాంగ్రెస్ యూత్ మహబూబ్‌నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టల మహేష్ యాదవ్ బాలనగర్ మండల ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ యువ నాయకులు, మామిళ్ల శ్రీశైలం,శివ,కటిక శ్రీను, యాదయ్య,రవి యువకులూ పాల్గొన్నారు..

అన్నదానాలకన్న అన్నదానం గొప్పది

నవతెలంగాణ- హన్వాడ

అన్ని దానలకన్నా అన్నదానం గొప్పదని తహసీల్దార్ కిష్టానాయక్ అన్నారు. మండల కేంద్రలో తహసీల్దార్ కార్యాలయం దగ్గర కొసిరెడ్డి నాయన జయంతి సందర్భంగా అన్నదానం చేశారు.అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని అన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూజలు చేసి అన్నదానం ప్రారంభించారు. భవిష్యత్‌లో మరింత గొప్పగా జరుగలని ఆకాంక్షిచారు .కార్యక్రమం లో సాయిలు భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌ల పై అక్రమాలు తొలగించండి

నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ,మున్సిపాలిటీ లలో పుట్పాత్తులపై ఉన్న అక్రమాలను వెంటనే తొలగించాలని, ఆస్తి పన్ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లతో అర్బన్ డే సమీక్ష సమావేశం నిర్వహించారు. పుట్ పాత్ లు ఆక్రమించిన వారిని స్వచ్ఛం దంగా తొలగించాలని లేని యెడల నగర పాలక సంస్థ ద్వారా తొలగించాలని తెలిపారురోడ్డు వైపు అక్రమణాలు తొలగించవలసిందిగా ఆదేశించారు. పట్టణంలో అందరు వారి భద్రత దృష్ట్యా ద్వి చక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించవలసిందిగా అదే విధంగా మహబూబ్ నగర్ నగర పాలక సంస్థకు వచ్చే ద్వి చక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెను లేని యెడల అనుమతి నిరాకరించాలని సూచించారు . వార్డ్ ఆఫీసర్ లు వారి వార్డుల యందు అనధికారిక కట్టడాలను గుర్తించి టౌన్ ప్లానింగ్ విభాగం కు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు నగరపాలక సంస్థ బోర్డు ను ఏర్పాటు చేయమని అదేశించినారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ, భూత్పూర్, జడ్చర్ల ,దేవరకద్ర మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-నవాబ్‌పేట

సేవాలాల్ సేన ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం 01.02.2025, శనివారం ఉదయం 10.30 గంటలకు కులకచర్ల మండలంలోని దాస్యనాయక్ తండాలో ఉంటుందని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ పిలుపు నిచ్చారు.సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు నేనావత్ అజయ్ నాయక్ ఆధ్వర్యంలో,అన్ని కుల సంఘాల సమన్వయంతో జరిగే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ప్రజలు భారీగా తరలి వచ్చి ,కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కమిటీ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా నవాబుపేట మండల బంజార అధికారులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ ఆహ్వానంలో భాగం గా నవాబుపేట మండల ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ బద్రునాయక్ , ఎస్బిఐ నవాబుపేట బ్రాంచ్ మేనేజర్ రవి నాయక్,మండల ఏఆర్ఐ గాయత్రి నాయక్ కు ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు కే. హరి నాయక్, జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జి కే.చందు నాయక్, సేవా లాల్ సేన మండల నాయకులు యువకులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిపల్లి,కారూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామ సమీపంలో ఉన్న షేమ్ సోలార్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో షేర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గురువారం మల్లారెడ్డి పల్లి కారూర్ గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జనరల్ మెడిసిన్ డాక్టర్ లతో పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఎంపీడీవో జయరాం నాయక్ హాజరై ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన ఇప్పటూర్ చౌటపల్లి గోవోన్పల్లి మల్లారెడ్డిపల్లి చెన్నారెడ్డిపల్లి కారూరు లోకి రేవు కూచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందని సూచించారు.పై గ్రామాలలో నాలుగు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.సేమ్ సోలార్ ఇప్పటూర్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో షేర్ కార్పొరేషన్ స్వచ్ఛ ంద సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాలలో అభ్యంతరాలుంటే తెలుపండి : ఎంపీడీవో

నవతెలంగాణ- నవాబ్‌పేట

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో కొత్తగా చౌడపూర్ మండలము ఏర్పాటు జరిగిన సందర్భంగా ఆ మండలంలో నవాబ్ పేట మండలమునకు చెందిన 12 గ్రామ పంచాయతీలతో కూడిన 4 ఎంపీటీసీ స్థానాలు కేటాయించడంతో,ప్రస్తుతం నవాబ్ పేట మండలములో కేవలము 42 గ్రామ పంచాయతీలతో కూడిన 15 ఎంపీటీసీ స్థానాలు మిగిలినాయని, అట్టి మిగిలి ఉన్న 15 ఎంపీటీసీ స్థానాల యొక్క ముసాయిదా జాబితా ఫోటో చిత్ర పటమును మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించటం జరిగిందన్నారు. ఈ విషయంలో రేపటిలోపు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఎంపీడీఓ కార్యాలయంలో అభ్యంతరాలు తెలుపుటకు అవకాశము ఉన్నదని తెలిపారు. తమ దృష్టికి తీసుకురావాలని ఏమైనా సందేహాలు ఉంటే ఫిర్యాదు చేయా లని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.సంబంధించిన అభ్యంత రములను 01,02 తేదిలలో పరిష్కరించబడునని తుది జాబితాను తేది 03వ తేదీన ప్రకటించడం జరుగుతుందని ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీఓ భద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి, నవాబ్ పేట పంచాయతీ కార్యదర్శి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీసీఏ టోర్నీలో రన్నరప్ గా ఉమ్మడి జిల్లా జట్టు

- ఉత్కంఠంగా సాగిన ఫైనల్ మ్యాచ్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

హైదరాబాద్ లోని దోమలగూడలో గురువారం జరిగిన తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అంతర్ జిల్లా టీ-20 క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠంగా సాగింది. ఈ మ్యాచ్ లో టిడిసీఏ లెవెన్ జట్టు 13 పరుగుల తేడాతో ఉమ్మడి జిల్లా జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన టీడీసీఏ లెవన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు టికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. జట్టులో మహేష్ జాదవ్ 102 పరుగులు, శివశంకర్ 52 పరుగులు చేశారు. జిల్లా బౌలర్లు రవి తేజ 2, దీక్షిత్ పాటిల్, శశి చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన జిల్లా జట్టు 19.3 ఓవర్లలో 169 పరుగులకు ఆల్ అవుట్ అయింది. జట్టులో సంజు 41, వీరేందర్ 27 పరుగులు చేశారు. టోర్నీలో ఉమ్మడి జిల్లా జట్టుకు చెందిన బెస్ట్ ఆల్ రౌండర్ గా రవి తేజ, బెస్ట్ కీపర్ గా వీరేందర్ నిలిచారు.

ఉమ్మడి జిల్లా జట్టుకు అభినందనలు

టీడీసీఏ అంతర్ జిల్లా టోర్నీలో ఉమ్మడి జిల్లా జట్టు రన్నరప్ గా నిలవడంపై ఉమ్మడి జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్, జట్టు కోచ్ నవాజ్ షా, మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. విన్నర్, రన్నర్ జట్లకు తెలంగాణ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి టోపీలు అందజేశారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఐ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర వచ్చేటట్లు చూడాలి

- బాలాజీ మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్

నవతెలంగాణ - నవాబ్‌పేట

.మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వేరుశనగ ధాన్యం తీసుకొచ్చే రైతులకు మద్దతు ధర వచ్చేటట్లు చూడాలని బాలాజీ మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ సూచించారు.గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖరీదారులతో కమిషన్ ఏజెంట్లతో దడువాయిలతో హమాలీలతో వేర్వేరుగా సమావేశమై రైతులకు మద్దతు ధర ఇవ్వాలని సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో రైతులకు గిట్టుబాటు ధర గురించి రైతులపై ఎవ్వరు కూడా అలసత్వం వహించ కూడదని అందరిని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ సెక్రెటరీ రమేష్ కుమార్ డైరెక్టర్లు వెంకటేష్ జబీరుద్దీన్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో కాగుల వీరయ్య మృతి

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని ఈద్గాన్ పల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్ గారి నాన్న కాగుల వీరయ్య బుధవారం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి గురువారం పరామర్శించారు. కార్యక్రమంలో చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి , రాజాపూర్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ మేకల శ్రీశైలం యాదవ్, రాజాపూర్ మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,గోర కృష్ణయ్య గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

లక్ష్మారెడ్డి మరణం కుటుంబానికి తీరనిలోటు: ఎమ్మెల్యే

మిడ్జిల్ : లక్ష్మారెడ్డి మరణం కుటుంబానికే కాకుండా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. లక్ష్మారెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా మండలంలోని బోయినపల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులు ప్రశాంత్ రెడ్డి ఆదర్శ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మహమ్మద్ గౌస్ రబ్బాని ,కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు సత్యం గౌడ్, బంగారు, నాయ కులు సాయిలు, జహీర్, రమేష్ మల్లికార్జున రెడ్డి ఆదామ్, బొర్రా రవికుమార్, ఉమ్మడి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2

వనపర్తి

శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం)నూతన కార్యదర్శికి నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఆత్మకూరు



తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన జాన్ వెస్లీని గురువారం ఏంబిభవన్ హైదరాబాద్‌లో బొకేలు ఇస్తూ సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు ఎస్ అజయ్, కేవీపీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఈ. శ్యామ్ సుందర్, భక్తరాజు విజయ్, అరుణ్, సీఐటీయూ నాయకులు రవి, నిశాంత్ ఇమానుయేలు, నేపోల్,యిర్మీయా శుభాకాంక్షలు తెలిపారు.సంగారెడ్డిలో జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎన్నిక అయినందున అభినందనలు తెలిపారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులంజేత

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం అ పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గజ్జల నాగన్న మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తుందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ పల్లెపోగు ప్రశాంత్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్,పట్టణ అధ్యక్షులు రామకృష్ణ,నాయకులు వేమన్న,శేఖర్ రెడ్డి,నజీర్,ఖాజారామ్,నాగరాజు, శాంతన్న,మన్యం కొండ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ముగిసిన వేలం

- డీసీఆర్బి డీఎస్పి ఉమామహేశ్వరరావు

నవతెలంగాణ -వనపర్తి

జిల్లా పోలీసు కార్యాలయంలో పాత వస్తువుల వేలం పారదర్శంగా నిర్వహించినట్లు డిసిఆర్బి డిఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. డిసిఆర్బి డిఎస్పి శ్రీ ఉమామహేశ్వరరావు జిల్లా పోలీస్ కార్యాలయం ఏఓ, సునందన ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో పాత వస్తువులు పాతజనరేటర్లు, కంప్యూటర్లు, ట్యాబ్ లు, ఐరన్ బీరువాలు, ఐరన్ ర్యాక్ లు, ఐరన్ మంచాలు, ఐరన్ బెంచీలు, ఐరన్ కుర్చీలు, ఫైబర్ కుర్చీలు, ఉడ్ టేబుళ్లు, పోలీసు పాత టెంట్లు, బ్యాటరీలు వివిధ రకాల (స్క్రాబ్)కు గురువారం వేలం నిర్వహించారు. ఈ వేలంలో 35 మంది టెండర్ దారులు వేలంలో పాల్గొనగా నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా వేలం నిర్వహించగా వనపర్తి పట్టణానికి చెందిన కరీం రూ.1,33,000 వీటిని దక్కించుకున్నట్లు ఆయన వివరించారు. ఈ వేలం పాటలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, కమ్యూనికేషన్ ఎస్సై, అతీక్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, సురేందర్, మగ్దుం భారీ, జిల్లా పోలీసు కార్యాలయం స్టోర్, అసిస్టెంట్స్, సుదర్శన్,భరత్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ- పాన్‌గల్

బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ షన్ ప్రాజెక్టు డైరెక్టర్ వి ఆంజనేయులు ప్రాజెక్టు మేనేజర్ అశోక్ కుమార్ అన్నారు.మండల పరిధిలోని చేతపల్లి గ్రామంలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు కూడా ఆర్థిక అక్షరాస్యతపై సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బ్యాంకింగ్ సేవలను పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఆర్థికంగా బలపతం చెందాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురాం ట్రైనర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

నవ తెలంగాణ-వీపనగండ్ల.

చిన్నంబాయి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అంటరానితనను హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి, దేవాలయాల్లోకి దళితుల్ని రానీయకున్న ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో రెవెన్యూ సిబ్బందికి గాని ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు హాస్టల్ వెల్ఫేర్ అధికారి రవీందర్ రెడ్డి, రెవెన్యూ, గ్రామ పంచాయతీ రాజ్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, దళితులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, పాఠశాల బలోపేతానికి నిధులు మంజూరు

నవ తెలంగాణ- వనపర్తి

తన ప్రత్యేకత చొరవతో వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 25 అంగన్వాడి కేంద్రాలకు, 23 ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కోటి 8 లక్షల 50 వేలు మంజూరయ్యాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలలో నెలకొన్న వివిధ అత్యవసర సమస్యలను పరిష్కరించుకునేందుకు ఒక్కో అంగన్వాడి కేంద్రానికి 2 లక్షల 50 వేలు, పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఒక్కో పాఠశాలకు 2 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ గురుకులాలతో పాటు అన్ని వసతులలో ఉండే విద్యార్థులందరికీ మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను 40 శాతం పెంచి విద్యార్థుల ఇబ్బందులను దూరం చేసిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే ప్రతి ఒక్కరికి ఉన్నతమైన విద్యాబోధన జరుగుతుందన్నారు.

మా ఊరికి బస్సును నడపండి

నవ తెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సును నడపాలని మండల కాంగ్రెస్ నాయకులు అక్కల మహదేవన్ గౌడ్ తెలిపారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ఆర్ఎం సంతోష్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.వనపర్తి జిల్లా కేంద్రం నుంచి ఆత్మకూరు వెళ్లే ఆర్టీసీ బస్సులు దుప్పల్లి గ్రామానికి వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని అతిపెద్ద గ్రామమైన దుప్పల్లిలో చదువుల కోసం మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలకు విద్యార్థులు వెళుతుంటారని గుర్తు చేశారు. .సానుకూలంగా స్పందించిన ఆర్ఎం అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీని ఇచ్చారు.

కృష్ణవర్ధన్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మదనపురం మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన కృష్ణ వర్ధన్ రెడ్డిని మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్ మండల నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఉమ్మడి జిల్లా స్థాయిలో,రాష్ట్రంలో ఎన్ఎస్‌యూఐ విభాగంలో కీలకంగా పనిచేసిన కృష్ణవర్ధన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికవ్వడం అభినందనీయం అని కొనియాడారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న,టౌన్ అధ్యక్షులు రామ కృష్ణ ఉపాధక్షులు వడ్డే కృష్ణ,మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, టిసి నాగన్న,మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, హనుమాన్ రావు, మహేష్ ,వేమన, సత్య శిలా రెడ్డి,గొల్ల శ్రీనివాసులు, సాయి బాబా,కోటేష్,వడ్డే బాలస్వామి, తిరుమలయ్యపల్లి రాములు, పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుక

ఆత్మకూర్ :ఆత్మకూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వాత్రి నందు రోగుల కు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, బంగారు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, టీఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, జానకి రాములు, విరేష లింగం, నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ ఫలితాలలో సీసీ కెమెరాలకు మినహాయింపు ఇవ్వాలి

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమాన్య సంఘం (టిపిజెఎంఏ) నియమం మేరకు వనపర్తి జిల్లా టీపీజేఎంఏ కమిటీ వనపర్తి ఇంటర్ విద్య అధికారికి ఫిబ్రవరి 3వ తారీకు నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలలో సీసీ కెమెరాలను ఈ విద్యాసంస్థలం అమర్చలేమని గురువారం వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలోవనపర్తి జిల్లా ప్రవేట్ జూనియర్ కళాశాలల సంఘం అధ్యక్షులు అంబటి వినోద్ కుమార్,వనపర్తి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి బస్నూరు రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యజమాన్య సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ జగదీశ్వర్,జిల్లాలోని అన్ని కళాశాలల యజమాన్య సభ్యులు డాక్టర్ వరప్రసాదరావు, దైవాదినం, భాస్కర్,వెంకటరమణ, రాము, మధు, రాజేశ్వర్,విజయ్, లోకేష్ పాల్గొన్నారు.

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వీపనగండ్ల



మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో గురువారం తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్ ను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి రైతులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రైతు సంఘం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే రైతు సంఘం క్యాలెండర్ ను తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఈశ్వర్ బాలస్వామి, మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు సిహెచ్ వెంకటయ్య ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ ,నాయకులు నవీన్, ఆర్ఎంపీ డాక్టర్ శాంతయ్య, రైతులు వైయస్ వెంకటయ్య సాయి బాబా నక్క విష్ణు , వెంకటస్వామి ,ఆంజనేయులు ఉన్నారు.

మహాత్ముడి సేవలు మరువలేనివి

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ వనపర్తి

మహాత్మా గాంధీ సేవలు దేశానికి మరువలేవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన సేవలను స్మరిస్తూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

వనపర్తి :భారతదేశ స్వాతంత్రం కోసం శాంతియుతంగా ఎన్నో సత్యాగ్రహాలు, పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఐడిఒసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఐ.డి. ఒ.సి లోని సిబ్బంది అందరితో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం పై ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా అధికారులు, కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : భారత స్వతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ గాంధీజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో డీసీఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరావు, జిల్లా పోలీసు కార్యాల యం ఏఓ,సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పల నాయుడు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, కమ్యూ నికేషన్ ఎస్సై,అతీక్ సూపరిండెంట్లు, ఇంతియాజ్, పాల్గొన్నారు.

వనపర్తి : అహింసే ఆయుధంగా బ్రిటిషర్లతో పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మాగాంధీ అని వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో గాంధీ చౌక్ లో వనపర్తి పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్తల లక్కాకుల సతీష్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు సత్యం సాగర్, భువనేశ్వరి శ్యామ్ ,శరవంద యాదగిరి, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గంధం కృష్ణ బాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఈశ్వర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ సూరి చీర్ల అంజి మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఈరపోగు శ్రీనివాసులు, జానంపేట నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం శ్రీనివాసులు, చుక్క రాజు, రంజిత్ కుమార్ రఘు యాదవ్ ,ఆవుల రాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : అహింస మార్గంతో ఏదైనా సాధించవచ్చని మహాత్మా గాంధీ వివరించారని తహసీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో గురువారం నాడు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివ్వాలర్పించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,మాజీ ఎంపిటిసి నాగన్న యాదవ్, నాయకులు శేఖర్ రెడ్డి,మహేష్ ,వడ్డే బాల స్వామి, ప్రభుత్వాసృత్రి సిబ్బంది,జీపీ కార్మికులు పాల్గొన్నారు.



వనపర్తిలో..







ఆత్మకూర్‌లో..



మదనాపురంలో..



వనపర్తిలో..

పెబ్బేరు : మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం పెబ్బేరు మండల కేంద్రంలో మున్సిపాలిటీ ఎదురుగా పెబ్బేరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటే సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,గంధంరాజశేఖర్,రమణ,సత్యనారాయణ, రాముల యాదవ్, షేకిల్ ,మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, రామన్ గౌడు,రాము, సర్వీస్, రాములు, వెంకటేష్, కురు మూర్తి, వెంకటన్నగౌడు, వినయ్, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

వనపర్తి :జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భ ంగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్, పీసీసీ డెలికేట్ సభ్యులు తైలం శంకర్ ప్రసాద్‌లు జాతిపితకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాహుల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిరెడ్డి, బాలరాజు,వెంకటేష్,క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న, నందిపేట తిరుపతయ్య, కాంగ్రెస్ నాయ కులు తేజ, వెంకటేష్, పట్టణ యువ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ :ఆత్మకూరు అమరచింత మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, రాష్ట్ర నాయకుడికి నాగరాజు గౌడ్, జిల్లా నాయకులు మొగిలి, గంగాధర్ గౌడ్, మండల నాయకులు పరమేష్ శ్రీనివాసులు రహమతుల్లా తులసి రాజు, నాగేశ్వరరావు, మహేష్, వంశీ, మధు రాఘవ పాల్గొన్నారు.

420 రోజులు 420 హామీలు

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మున్సిపల్ ఆవరణలో మండల టీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి ఆధ్వర్యం లో గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సంవత్సరం క్రితం ఎన్నికల ముందు 420 వాగ్దానాలు ఇస్తూ మేము అధికారంలోకి వస్తే గెలిచిన వంద రోజుల్లోనే గ్యారెంటీ హామీలు ఇస్తామని 420 హామీలు ఇస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు వందల ఇరవై రోజులైనా గ్యారంటీ పథకాలవి ఏవి కరెక్టుగా అమలుపరచలేదని తెలిపారు. అందులో భాగంగా మైనార్టీ ఆడపిల్లలకు షాదీ ముబారక్ తులం బంగారం ఇస్తామని, రైతులకు సంవత్సరానికి పెట్టుబడిగా 15000 ఇస్తామని, వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తామన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తామని, మహిళలకు 2500 ఇస్తామని యువకులకు ఉపాధి కల్పిస్తామన్నారు. కార్యక్రమ లో మాజీ వైస్ చైర్మెన్ కర్రే స్వామి గోవిందు నాయుడు సాయి మాధవరెడ్డి కిషోర్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ మధు యాదగిరి సందీప్ రెడ్డి కొండల్ సురేష్ మన్యం వేణు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న పదో తరగతి విద్యార్థులకు కేజీబీవీ విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్ ను మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ రాకెట్ శ్రీహరి 25 లక్షలతో సొంత నిధులతో తయారు చేసిన డిజిటల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. . ఈ కార్యక మంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేశం నాగ రాజు గౌడ్, మండల విద్యాధికారి బాలరాజు, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యా యులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, తులసిరాజు, రహమతుల్లా, సిఐ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారుడికి హెల్మెట్ కానుక



నవతెలంగాణ వనపర్తి

జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లోని ఫ్రేమ్ టైలర్ నానమోని మన్యం ద్విచక్ర వాహనదారుడు బాలకృష్ణకు గురు వారం ఉచితంగా హెల్మెట్ ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో. సి కుర్మయ్య, ఏసుప్రభు, టైలర్స్ఎండినయాం, నాగరాజు పాల్గొన్నారు.

అన్నదాతల ఉసురు పోసుకున్నది బీఆర్ఎస్ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-వనపర్తి



పదేళ్ల పాలనలో అన్నదాతల ఉసురు పోసుకున్నది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. కమిటీల పేరుతో కహానీలు చెప్పడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. అనర్హులను కమిటీ చైర్మన్గా నియ మించి శవరాజకీయాలు చేయడం విడ్డూరమని విమర్శి ంచారు. ఒక లక్ష రుణమాఫీని పదేళ్లపాటు చేస్తే అది మిత్తిలకే సరిపోయిందన్నారు. బ్యాంకులలో తీసుకున్న ఆఅప్పు అట్లాగే ఉందన్నారు. కేవలం రైతుబంధు ఇస్తున్నామనే నెపంతో రైతులకు ఇచ్చే రాయితీ లను ఎత్తివేశారన్నారు. అన్నదాతలకు సబ్సిడీతో ఇచ్చే స్ప్రింక్లర్, డ్రిప్పు పైపులు, వేరుశనగ విత్తనాలు, వరి విత్తనాలు, రోటవేటర్, కల్టివేటర్ లాంటి వాటన్నింటినీ ఎత్తివేశారని విమర్శించారు. మీరిచ్చిన రైతుబంధు కంటే రైతులకు రాయితీపై వ్యవసాయ ఉపకరణాలు విత్తనాలు, ఇచ్చి ఉంటే ఇంకెంతో మేలు జరిగేదన్నారు. నేడు కమిటీల పేరుతో బీఆర్ఎస్ చేసే శవ రాజకీయాలకు తెలంగాణ రైతాంగం మోసపోయే పరిస్థితిలో లేరని హెచ్చరించారు.

క్షయ వ్యాధి పై అవగాహన

నవతెలంగాణ వీపనగండ్ల

మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో గురువారం రోజు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో క్షయ వ్యాధి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ంలో డాక్టర్ శ్వేత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పం చాయతీ కార్యదర్శి నాగరాజు ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు గ్రామస్తులు ఎద్దుల సురేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి ,జనార్దన్ ,ఆంజనేయులు కలమూరి మహేష్, గోపాలకృష్ణ , మధుగం నాగరాజు పాల్గొన్నారు

వీపనగండ్ల : క్షయ వ్యాధిగ్రస్తులు ఆందోళన చెందవద్దని మందులు అందుబాటులో ఉన్నాయని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య ఆస్పత్రిలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంలు, రామచంద్రమ్మ వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి :అదనపు కలెక్టర్



నవ తెలంగాణ- వనపర్తి

జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్సు హాల్లో గ్రామాల్లో తాగునీటి అంశంపై మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి సమక్షంలో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగు నీటికి ఎలాంటి కొరత లేదని నీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని అయినప్పటికి ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచి ంచారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి పది రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ఇందుకు స్థానికంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీ లు లేకుండా చూసుకోవాలని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిపిఓ సురేష్, మిషన్ భగీరథ ఈఈ మెగా రెడ్డి, డిఎల్పిఓ రఘునాథ్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, ఎంపి.ఓ లు, డి.ఈ లు, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

నవతెలంగాణ- పెబ్బేరు



మన సాంప్రదాయాలను నిలబెట్టుకోవడం మన బాధ్యత అని మాజీ ఎంపీ టీఆర్ఎస్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మూడు రోజులపాటు సాగే పెబ్బేరు చౌడేశ్వరి జాతర ఉత్సవాలు అట్ట హాసంగా ప్రారంభమయ్యాయి. జాతరలో పాల్గొన్న మాజీ ఎం.పి మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి చౌడేశ్వరి తల్లి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డ్ నందు ప్రతి సంవత్సరంలాగానే కొనసాగే అంతః రాష్ట్ర మేలుజాతి జంతు ప్రదర్శన బండలాగుడు పోటీలను స్వయంగా చెర్నకోల ఊపి ప్రారంభించారు.బండాలాగుడు ప్రదర్శనకు ప్రతి సంవత్సరం బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తున్న రావులని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి,వనంరాములు, కర్రే స్వామి, జగన్నాథం నాయుడు,సుమతి ఎల్లయ్య వేణు దిలీప్ రెడ్డి,పెద్దింటి వెంకటేష్, ఎం.రాజశేఖర్,మాధవ్ రెడ్డి, గోవిందునాయుడు సోషల్ మీడియ కన్వీనర్ వడ్డే రమేష్ , నాయకులు కిషోర్ రెడ్డి, మధు, యాదగిరి, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో సేవలందించాలి : ఎస్పీ

నవతెలంగాణ- వనపర్తి

పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా అన్ని పోలీస్టేషన్ల ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ళతో గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో పోలీసు విధులు, క్రమశిక్షణ తదితర అంశాలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని చెప్పారు.ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించి, ప్రజలను ఆదరించాలన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమన్నారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, అంకిత భావంతో సేవలుందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ప్రతిఒక్కరూ క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, వనపర్తి జిల్లాకు, తెలంగాణ పోలీస్ కు, మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎస్సై, శివకుమార్, జిల్లాలోని ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్ల,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com



రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి లోని తిమ్మన్నపల్లి గ్రామంలోని 20మంది రైతులకు మంజూరైన స్పింక్లర్లు, పైపు లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులపై కాంగ్రెస్ పార్టీకి అమితమైన ప్రేమ ఉందని.. రైతన్నల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభి వృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి అన్నివర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగేలా చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులై న రైతు లందరికీ రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకా లను రైతులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాషమోని రామాంజ నేయులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, నాయకులు పాతర్ల తిరుపయ్య, సల్వాది శేఖర్, యూత్ మండల అధ్యక్షులు ఆదినారాయణ, నాయకులు ఆఫీస్, బాలకృష్ణ, శ్యామ్, గోరింక నర్సింహ్మా, గంజి యాదయ్య, పాతర్ల చంద్రశేఖర్, గోరింక శివ, జిడ్డు సహదేవ్, నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టి మోసపోకండి : ఎస్సై

నవతెలంగాణ-కల్వకుర్తి



రకరకాల పేర్లతో ఆన్‌లైన్ మోసాలు జరుగుతు న్నాయని వారి మాటలు నమ్మి ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టి మోసపోవద్దని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన సూర్యకుమార్ అను వ్యక్తి ఫిర్యాదు ఇతరుల మాట లు నమ్మి లక్ష 48 వేల 490 రూపాయల పెట్టుబడి పెట్టి మోసపోయాడని తెలిపారు. అతను సైబర్ క్రైమ్ పోర్టల్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. 25 డిసెంబర్ 2024న అమీర్ అనే వ్యక్తి డెకథ్లాన్ మొబైల్ యాప్ గురించి వివరిస్తూ అందులో ఇన్వెస్ట్‌మెంట్ పెడితే రోజు వారి ఆదాయం వస్తుందని నమ్మించి మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆ తర్వాత కానీ ఆ యాప్ నుంచి ఎలాంటి ఆదాయం రాకపోవడం వలన మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోర్టల్లో రిపోర్ట్ చేయడం వలన కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతున్నది. ఎవరు కూడా డెకత్లాన్ యాప్ గురించి గానీ ఎలాంటి సైబర్ ఫ్రాడ్స్ గురించి గానీ ఇన్వెస్ట్ చేయమని ఆన్‌లైన్ లో డబ్బులు పెట్టి మోసపోకండని అన్నారు.

'ఆలయ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తా'



నవతెలంగాణ-బిజినపల్లి

ఆలయ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం చేసిన తమ పూర్వీకులు చూపిన బాటలో నడిచి ఆలయ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తానని ధర్మకర్తల మండలి చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి అన్నారు. మండలంలోని పాలెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ధరకర్తల మండలి చైర్మన్‌గా గురువారం ఆలయ ప్రాంగణంలో పదవి ప్రమాణస్వీకారం చేసి మాట్లాడారు. ఆలయ నిర్మాణ దాతలుగా దేవాదాయ శాఖ అధికారులు ధర్మకర్తల మండలి చైర్మన్ నియమిం చడం పట్ల సంతోషం వ్యక్తం చేయడంతో పాటు అందుకు సహకరించిన కుటుం బ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు, దేవాదాయ శాఖ అధికారులు, కుటుంబీకుల సహకారంతో ఆలయాని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చి మరో తిరుపతిగా తీర్చిదిద్దుతామన్నారు. ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు నిధు లు మంజూరు చేయించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సుమలత మాజీ సర్పంచ్ దంపతులు లావణ్య నాగ రాజు దంపతులు, మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి, ఈవో చిలుకూరు రంగా రావు, మాజీ సభ్యులు గాడి సురేందర్, గంధం వెంకటేశ్వర్లు, సొప్పరి బాలస్వా మిలు, జగదీష్, రవీందర్ రెడ్డి, అర్చకులు రామానుజచార్యులు, చక్రపాణి, జయంత్, శుక్లాలు ఘనంగా సన్మానించారు.

నేడు కొల్లాపూర్ ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈదమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట ఘనంగా నిర్వహించబడుచున్నాయి. గురువారం ఈద మ్మ తల్లి దేవతా మూర్తుల విగ్రహాలను కొల్లాపూర్ పట్టణ పుర వీధులలో పోతు రాజు విన్యాసాలతో డప్పుమోతలతో బాణాసంచాతో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఊరేగించారు. గుడి ప్రాంగణంలో కుంకుమార్చనతో వేద మంత్రాలు నిర్వహించారు. శుక్రవారం గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా, ఈదమ్మ విగ్రహాల ప్రతిష్టాపనకు పాల్గొనాలని నిర్వా హకులు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ముఖ్య నాయకులు పాల్గొనను న్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామ తాలూకా ప్రజలు పాల్గొనాలని వారు కోరారు.

నాటు సారా నిషేధంపై అవగాహన

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్/ పెంట్లవెల్లి



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలా సన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో సారాయి నిర్మూలన కొరకు జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నెల రోజులు స్పెషల్ డ్రైవ్ పెట్టారు. అందులో భాగంగా గురువారం పెంట్లవెల్లి మండలం యెంగంపల్లి తండాలో దాడులు నిర్వహించి, 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారని కొల్లాపూర్ ఎక్సైజ్ సీఐ బి.నాగిరెడ్డి తెలిపారు. అలాగే పెంట్లవెల్లి మండలం, యెంగంపల్లి తండా నుంచి పెంట్లవెల్లి గ్రామానికి సారాను ద్విచక్ర వాహనంపై 6 లీటర్ల నాటు సారా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకుని ఆ వ్యక్తిపై కేసు నమో దు చేసి, వారి వద్ద నుంచి 6 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఆ వాహనాన్ని, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశామన్నారు. అనంత రం కొల్లాపూర్ తహసీల్దార్ ఎదుట సదరు వ్యక్తిని బైండోవర్ చేశామన్నారు. అలాగే తండాలో అవగాహన సదస్సు పెట్టి నాటు సారా తయారు చేసినా, రవా ణా చేసినా, అమ్మినా, బైండోవర్ చేసి ఒక లక్ష రూపాయల జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించటం జరుగుతుందని తెలిపారు. అలాగే నాటు సారా, బెల్లం రవాణా, అమ్మకాల సమాచారం తెలుపవలసిందిగా కోరారు. ఈ దాడులలో దాడులలో గద్వాల్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

మర్మోగిన తాడూర్



నవతెలంగాణ-తాడూర్

లక్షల డప్పులు.. వేల గొంతులు నాగర్‌కర్నూల్ జిల్లాలో లక్ష డబ్బులు వేల గుంతకల్లు మినీ సన్నహాకా సమావేశానికి తాడూరు మండల వ్యాప్తంగా 2వేల మంది 10వేల డప్పులతో మండలం మారుమోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహిం చిన సమావేశానికి మండల వ్యాప్తంగా అత్యధిక జనం పాల్గొన్నారు. సలహాక సభ ఇన్చార్జి గడ్డం బంగారయ్య, గడ్డం విజయ్ అన్నారు. మండల వ్యాప్తంగా అత్యధికంగా మాదిగలు పాల్గొన్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్ర మంలో సీనియర్ నాయకులు బాల వెంకటయ్య, లక్ష్మయ్య, గడ్డం మాషన్న, బోనాసి లక్ష్మయ్య, రాజు, భీమయ్య, నిరంజన్, బొజ్జమ్మ లక్ష్మమ్మ పద్మ ఉన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా అధికారులు

నవతెలంగాణ-బిజినేపల్లి



ఆరోగ్యం ఎలా ఉంది.. ఆశ్రమంలో సౌకర్యాలు.. భోజన వస తులు ఎలా ఉన్నాయని డీఈవో రమేష్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రవణ్ కుమార్‌లు వృద్ధులను ఆరా తీశారు. బిజినపల్లి మండలంలోని బిజినపల్లి గ్రామ శివారులోని వృద్ధాశ్రమా న్ని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సంయుక్తంగా సందర్శించారు. ఆశ్రమంలోని వంట గది, స్టోర్ రూం, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. అనంతరం వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఏమైన ఇబ్బందులు ఉన్నాయా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సరుకులు, స్టోర్ రూంలను పరిశీలించి రికార్డులను వారు తనిఖీ చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నుంచి వృద్ధాశ్రమానికి నిధుల విడుదల తదితర అంశాలను వారు పరిశీలించారు. అంతకుముందు డీఈవో పాలెం ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. రానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఆదేశించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధిపై..

మంత్రి జూపల్లి సమీక్ష



నవతెలంగాణ-కల్వకుర్తి

తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలు వాటి అమలు తీరుపై నిర్వహించిన సమీక్షా సమావే శంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తోపాటు నాగర్‌కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి, జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల గురించి చర్చించారు. జిల్లాలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర అంశాలపై చర్చించారు. నిజమైన నిరు పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజా ప్రతినిధులతో పాటు అధికార యంత్రాంగం కృషి చేయాలని మంత్రి జూపల్లి సూచించారు. ఎక్కడైనా పొరపాటు జరిగితే వెంటనే సరిదిది సమస్య పరిష్కరించాలని కోరారు.

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్





జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సంద ర్భంగా హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కల్వకుర్తి పట్ట ణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్‌లు ఆనంద్‌కుమార్, సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు షానవాజ్ ఖాన్, మాజీ జడ్పీటీసీ హరి దాసు, నాయకులు రమాకాంత్ రెడ్డి, పడకంటి వెంక టేష్, శివ, సురేష్ తదితరులు ఉన్నారు.

తాడూరు : గాంధీ పుట్టిన దేశంలో గాడ్సే వార సుల వశం కానీయమని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధం తిని గాంధీ పార్కులో గల ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీని చంపిన గాడ్సేను ఈరోజు బీజేపీ ప్రభుత్వం దేశభక్తునిగా ప్రచారం చేస్తూ దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు కృషి చేసిన గాంధీని పాకిస్తాన్ ఏజెంటుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు శివరాం, నాయకులు సురేష్, మల్లికార్జున్, మహేష్, శివ, చరణ్ ఉన్నారు.

తెలకపల్లి : భారత జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి అందించిన ఆదర్శ మార్గాలు ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమంలో కుద్దుస్, కొమ్ము ఆనంద్, మహిళలు, మండల ప్రజలు పాల్గొన్నారు.

ఊరుకొండ : అహింసా మార్గంలో స్వతంత్రా న్ని సాధించిన జాతిపిత మహాత్మా గాంధీ 74వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం నవభారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్ హెల్త్ గేమ్స్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఊరుకొండ వారి ఆధ్వ ర్యంలో ఊరుకొండ స్టేజి దగ్గర గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారు లు, గ్రామ యువతీ, యువకులు, విద్యార్థులున్నారు.

పెద్దకొత్తపల్లి : మహాత్మా గాంధీ వర్ధంతి సంద ర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి గురువారం స్థానిక తహసీల్దార్ జే.కే.మోహన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూ టీ తహసీల్దార్ రమేష్ నాయక్, ఆర్ఐ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పెద్ద కార్వాముల గ్రామంలో మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించు కొని గ్రామపంచాయతీ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, మాజీ ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి : ఎస్సై



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారిం చాలని స్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత నియమాల మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరుతూ మండల కేంద్రంలో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుధీర్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు



నవతెలంగాణ-బిజినేపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యే గురించి తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దె రాములు, మండల నాయ కులు మలిశెట్టి వెంకటస్వామి, మాన్యానాయక్‌లు బీఆర్ఎస్ నాయకులను హెచ్చ రించారు. మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ నాయకుడు కత్తె ఈశ్వర్ ఇంటి అవరణలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్ళ పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఒక్కటంటే ఒక్క టి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కాని, రేషన్ కార్డు కాని ఇవ్వలేదు. కాని అధికారంలోకి వచ్చి ఏడాదైన కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచా రం చేస్తే బీఆర్ఎస్ నాయకుల చమడలు తీస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాల్యానాయక్, నజీర్, కత్తి ఈశ్వర్, ముక్తార్, మాజీ సర్పంచ్ మీదె శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, బుచ్చన్న ఉన్నారు.

కొబ్బరికాయల వేలం దక్కించుకున్న అంజయ్య

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాల యంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల కొబ్బరికాయల వేలంపాటలో గుండాల గ్రామానికి చెందిన అంజయ్య గురువారం నిర్వహించిన వేలంపాటలో పాల్గొని రూ.3.30లక్షలకు కొబ్బరికాయల టెండర్ దక్కించుకు న్నారు. లడ్డు, పులిహోర ప్రసాదం బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన ఆర్.కృష్ణ య్య రూ.3,07,600లకు వేలంపాటలో దక్కించుకున్నారు. అలాగే బ్రహ్మోత్స వాల అనంతరం మరో సంవత్సరం పాటు కొబ్బరికాయ వేలం రూ.1.33 లక్షల కు, లడ్డు, పులిహోర, ప్రసాదం రూ.72 వేలకు ఆర్.కృష్ణయ్య టెండర్ తగ్గించు కున్నారు. బ్రహ్మోత్సవాలలో వచ్చే కొబ్బరి చిప్పల టెండర్‌ను గుండాల గ్రామానికి చెందిన ఆర్.రామకృష్ణ రూ.10వేలకు టెండర్ దక్కించుకున్నారు. గుండాల ఆలయ టెండర్లలో సంవత్సరానికి గాను రూ.8,52,600 లక్షల ఆదాయం సమకూరనున్నట్లు ఈవో ప్రసాద్ తెలిపారు.

పందుల బెడదను అరికట్టాలి

నవతెలంగాణ-బిజినేయపల్లి

గ్రామంలో పందుల సైర్య విహారంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని, వాటి బెడదను అరికట్టి రక్షణ కల్పించాలని పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.

మండల కేంద్రంలో విచ్చల విడిగా వీధుల్లో పందులు తిరగడంతో పాటు చిన్నారులపైకి వస్తున్నాయని వాటిని వెంటనే ఊర్లో నుంచి బయటకు పంపించాలని గురువారం పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. పందులను గ్రామంలోకి తెచ్చిన సంబంధిత వ్యక్తులకు వెంటనే బయటకు తీసుకెళ్ళాలని ఆదేశాలు ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఒకవేళ పందులను ఊర్లో నుంచి బయటకు తీసుకెళ్ళకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్తులు మిద్దె రాములు, కత్తె ఈశ్వర్, బుచ్చయ్య, శేఖర్, శివ తదితరులు ఉన్నారు.



కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి : ఏఎన్ఎం



నవతెలంగాణ-తెలకపల్లి

ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని ఏఎన్ఎం నిరంజనమ్మ అన్నారు. గురు వారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఆలేరు, బొప్పల్లి, గడ్డంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దావఖానాల వైద్య, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిని నిర్మూలించాలని గ్రామస్తులతో, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి, ఉపాధ్యాయులు సత్యం, బాలయ్య, ఆశా కార్యకర్తలు మంజుల, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాను సారం గాంధీ వర్ధంతి సందర్భంగా మండల పరిధి లోని లట్టుపల్లి గ్రామంలో గురువారం కుష్టు వ్యాధి నియంత్రణపై గ్రామస్తులచే లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బి.నారాయణ స్వామి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న, ఆరోగ్య కార్యకర్తలు





బొజ్జమ్మ, అబ్దుల్ సలీం, గ్రామస్తులు చంద్ర గౌడ్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేయాలని మహా త్మా గాంధీ వర్ధంతి సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ మనీకుమారి మండల కేంద్రంలో ఉన్న గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద గ్రామస్తులతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్ర కళ ఆశావర్కర్లు భారతి, హసీన గ్రామస్తులున్నారు.

ఎంపీటీసీల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై వివరణ

నవతెలంగాణ-తాడూర్

మండలం పరిధిలోని డ్రాఫ్ట్ కమిషన్‌ని నియమిచడం జరిగిం దిని ఎంపీడీ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెపారు. మండలం పరిధిలోని పది ఎంపీటీసీలు ఉన్నాయి. 1.సిర్సవాడ, 2. బలనపల్లి, 3.అంతారం, 4.తుమ్మల సుగురు, 5.చర్ల తిరుమలా పూర్, 6.ఇంద్రకల్, 7.మేడిపూరు, 8.యాదిరెడ్డిపల్లి, 9.తాడూరు, 10.అల్లాపూర్ ఎంపీటీసీలకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లికేషన్ వేశా మని పేర్కొన్నారు. ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే శుక్రవా రం సాయంత్రం 5గంటల లోపు రాతపూర్వకంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

వెల్దండ : మండల పరిధిలోని 11 మండల ప్రాదేశిక సభ్యుల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను వెల్దండ మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డ్‌పై గురువారం ప్రచురించారు. 1.చౌదర్పల్లి, 2.కుప్పగండ్ల, 3.రాచూరు, 4.వెల్దండ 1, 5.వెల్దండ 2, 6.కొట్ర, 7.పోతేపల్లి, 8. చేదురుపల్లి, 9.అజిలాపుర్, 10.బొల్లంపల్లి, 11.చెరుకూరు గ్రామా ల ప్రాదేశిక స్థానాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వారు తెలిపా రు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రచురణ నేపథ్యంలో ఆయా ఎంపీటీసీ స్థానాలపై ఆయా గ్రామాల ప్రజలకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్న శుక్రవారం సాయంత్రం 5గంటల లోగా రాతపూర్వకంగా మండల పరిషత్



కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ సిబ్బంది ఉన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలో సాగరి కోట సమీపంలో రజక కులస్తుల ఆరాధ్య దైవ మైన మడేల్లయ్య దేవాలయ నిర్మాణానికి గురువారం రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. త్వరలో గుడి నిర్మాణ పనులు చేపట్టి భక్తులకు గుడిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు తెలిపారు. అనం తరం గ్రామ పెద్దలను శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, విజేందర్ రెడ్డి, లాయర్ కృష్ణయ్య, నక్కెర కంట శ్రీనివాసులు, తాటికొండ కృష్ణారెడ్డి, కురిమిద్ద యాదగిరి, రజక సంఘం అధ్యక్షులు రవి, రేవెల్లి శ్రీనివాసులు, ఎ.శ్రీను, బాలస్వామి, బిక్షపతి, సత్యనారాయణ, రాజు, లక్ష్మీ నారాయణ, రమేష్, వెంకటయ్య, సాయి, రాజు, మల్లేష్, బాలరాజు, వెంకటయ్య మస్తాన్, రాఘవేందర్, రాజు, రాజేష్, రాజీవ, సాయి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ప్రజా పోరటాలకు సీపీఐ పార్టీ పునాది

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ

తిమ్మాజిపేట : ప్రజా పోరటాలకు సీపీఐ పార్టీ పునాది అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ అన్నారు. మండలం లోని మారేపల్లి గ్రామ సీపీఐ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ 100ఏళ్లలోకి అడుగుపెట్టిన సందర్భంగా సీపీఐ పార్టీ జండాను ఆయన పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పుట్టిన ప్పటి నుంచి మొదట ఏ ఆశయం కోసం పార్టీ నిర్మాణం కర్తవ్యాలను తూ చా తప్పకుండా ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుంద న్నారు. కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, తిమ్మా జీపేట మండల కార్యదర్శి షేక్ ఖాజా మైనుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కేశమల శివ కృష్ణ, గ్రామ నాయకులు, బాలస్వామి ఆంజనేయులు, రాములు, దేవయ్య శ్రీశైలం, బాలకృష్ణయ్య, ఇసాక్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణ - వికారాబాద్ ..
రైల్వేలైన్‌ను మంజూరు చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - నారాయణపేట

కేంద్రం ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాలలోనైన కృష్ణ - వికారాబాద్ రైల్వేలైన్, సైనిక్ స్కూల్‌ను వెంటనే మంజూరు చేయాలని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రప్రభుత్వ హామీ మేరకు జాతీయ హోదా కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని ఆశన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఫిబ్రవరి 1 నుంచి కేంద్ర పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా నారాయణపేట జిల్లా అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నదని, ఈ ప్రాంతం అభివృద్ధికి రూ.500 కోట్ల ప్రత్యేక నిధులు బడ్జెట్‌లో కేటాయించాలని కోరారు. ఇటీవల జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండిసంజయ్ కు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించినట్లు గుర్తు చేశారు. 12 సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత బడ్జెట్లన్ని నారాయణపేట జిల్లాకు నిరాశనే కలిగించాయని, ఇప్పటికైనా నారాయణ పేట జిల్లా ప్రజల ఆశలు నేర వేర్చాలని కోరారు . ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రామ్, అంజిలయ్య గౌడ్, సీపీఐ(ఎం) నాయకులు జోషి, అరుణ్, నరసింహ, హనుమంతు ప్రజానాట్య మండలి నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూయించొద్దు

• జిల్లా వైద్య ఆరోగ్య శాఖదికారి డా. సౌభాగ్యలక్ష్మి



నవతెలంగాణ - నారాయణపేట

గాంధి వర్ధంతిని పురస్కరించుకొని జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖదికారి డా సౌభాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ కుష్టు వ్యాధి అనేది "మైకో బ్యాక్టీరియం లెప్రే" అనే బ్యాక్టీరియా వలన వస్తుంది. ముఖ్యంగా ఇది చర్మానికి, నరాలకు సోకుతుంది. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వ్యాధి లక్షణాలు కుష్టువ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా రాగి రంగు కలిగి ఉంటాయని, మచ్చపై స్పర్శ ఉండదు, దేహంలో ఏ ప్రదేశంలో నైనా రావచ్చును. నరాలకు వ్యాధి సోకినచో కాళ్ళు లేదా చేతులలో తిమ్మిర్లు, బలహీనత, స్పర్శ కోల్పోవును. ఇందుకు సంబంధించిన చికిత్స1 నుంచి 5 మచ్చలున్న వారికి 6 నెలలు, 6 కన్నా ఎక్కువ మచ్చలున్న వారికి 12 నెలలు చికిత్స ఉంటుందని తెలిపారు. కుష్టు వ్యాధి సగటున ఇంక్యు బేషన్ (వ్యవధి) 3 నుంచి 5 సం.ల కాలం పడు తుందని అన్నారు. కుష్టువ్యాధి ఎవరికైన రావచ్చున్నారు. దీనికి వయస్సు, లింగ బేదం లేదని వివరించారు. జిల్లాలో 41 కుష్టు వ్యాధి కేసులను గుర్తించి వారికి ఉచిత చికిత్స అందిస్తు న్నామని తెలిపారు. అనంతరం అందరితో కుష్టు వ్యాధి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్ర మంలో జె.సాయిరాం, ప్రోగ్రాం అధికారి, డా. ఎస్. శైలజ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రాఘవేందర్ పీఓ, టీ.బిక్షపతి, డీపీఓ శ్రీనివాసులు, డీపీఎంఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి



నవతెలంగాణ - నారాయణపేట

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు 420 ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి గద్దెనెక్కి 420 రోజులు అవుతున్న ఇదివరకును హామీలు నెర వేర్చడం లేదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ వీధిలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ సాగర్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్న ఇదివరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచన చేసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. లేనియెడల రాబోవు రోజులలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్



మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు.. కాంగ్రెస్ పార్టీ 420 హామీలను నెరవేర్చనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జ్ఞానోదయం కలిగించి వీటిలో కొన్నైన హామీలు అమలు చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , చింతన్ పల్లి ఆనంద్, ఆఫీస్ , రహీం, ఖలిక్ , వడ్ల మునప్ప, మో ట్కర్ తరుణ్ , కోరం శివశానవాజ్‌లతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మక్తల్ పట్టణంలో ని కనకాపరమేశ్వరి దేవాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి మక్తల్ శాసన సభ్యులు డా. వాకిటి శ్రీహరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మౌనం పాటించారు. అనంతరం మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మార్కెట్ వైస్ చైర్మన్ గణేశ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

ఏఓకు వినతి

నవతెలంగాణ - నారాయణపేట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఏ ఓ జయసుధకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కాశప్ప , జిల్లా కోశాధికారి పీ. బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉపాధి, పునరావాస పథకం ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా నారాయణపేట జిల్లాకు ఒక యూనిట్‌కు 50 వేల విలువగల యూనిట్లను16 మాత్రమే మంజూరు చేశారని పేర్కొన్నారు. జిల్లాలో 20 వేలకు పైగా దివ్యాంగులు ఉన్నారని, కేవలం 16 యూనిట్లు మాత్రమే మంజూరు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే నారాయణపేట జిల్లాలోని ప్రతి మండలానికి కనీసం 10 యూనిట్ల చొప్పున, మున్సిపాలిటీ ప్రాంతాల వారికి 25 యూనిట్ల చొప్పున మొత్తం 200 యూనిట్లు మంజూరు చేయించి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేట జిల్లా నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు కతల్, రంగయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు, బాలరాజు, బసవరాజు, జిల్లా నాయకులు హనుమంతు ఇబ్రహీం అంజప్ప, కథలప్ప, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



వాహనాలకు బహిరంగ వేలం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆయా కేసులలో పోలీసుల తనిఖీలలో పట్టుబడి ఎవరూ గుర్తించ లేని వాహనాలకు ఎస్పీ టీ శ్రీనివాస రావు, డి. ఎస్పీ .వై . మొగిలయ్య , గద్వాల సీఐ టీ. శ్రీను, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్. ఐ వెంకటేష్, సూపరింటెండెంట్ నాగేందర్ సభ్యులుగా ఉన్న కమిటీ సమక్షంలో గురువారం 73 (స్క్రాబ్)వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. జిల్లా కేంద్రం లోని పోలీస్ సాయుధ దళ కార్యాలయ ఆవరణలో గురువారం వేలం నిర్వహించగా హైదరాబాదు కు చెందిన బిడ్డర్‌జహీర్ అత్యధికంగా రూ.3,46,000లకు వేలంలో వాహనాలను దక్కించుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ వేలంలో గద్వాలతో పాటు హైదరాబాద్, మహబూబ్ నగర్, కర్నూల్, వనపర్తి ప్రాంతాలకు చెందిన 30 మంది పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి..
పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీ.ఎం సంతోష్ సూచించారు. గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణ కోసం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని అన్నారు. నులిపురుగుల నిర్మూలన కోసం పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను వేయించాలని సూచించారు. ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం టాబ్లెట్, రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ బాగా నూరి మీకు చాలా అన్నారు. మూడు నుంచి 19 సంవత్సరాల వరకు గల పిల్లలకు ఒక టాబ్లెట్ మింగించాలని తెలిపారు. జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నా రులు, విద్యార్థులు ఒక లక్ష 62 వేల మంది ఉన్నారని పేర్కొన్నారు. పరిశుభ్రత పాటించకపోవడం వల్లనే నులిపురుగులు వస్తాయని, హైజీన్ పాటించటం ఎంతో అవసరమని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లకూడదని స్పష్టం చేస్తూ, పిల్లలకు మాత్రలు ఆ సమయంలోనే ఇవ్వాలని ఆదేశించారు.1 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేళ్ల నిండి 19 ఏళ్ల వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో మాత్రలను పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలలో మాత్రల పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మాత్రల వల్ల ఏదైనా దుష్ప్రభావాలు కనిపించినట్లయితే, వెంటనే వైద్యపరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్న పిల్లలకు మాత్రలు ఇచ్చే సమయంలో వాటిని సురక్షితంగా పౌడర్ చేసి, తగిన జాగ్రత్తలతో అందించాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని సమర్థ సొంతంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని మండల విద్యాధికారులు తమ పరిధిలోని పాఠశాలలకు మాత్రలు అందినట్లు ధృవీకరించేందుకు డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆదేశించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై ప్రజలకు ముందుగా సమాచారం అందించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో పర్యవేక్షించి, పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు



బాధ్యతగా అందించాలని సూచించారు. అనంతరం శిశు మరణాలపై సమీక్ష నిర్వహించి మరణాలకు గల కారణాలు, విశ్లేషణను పరిశీలించారు. ధరూర్, గట్టు, క్యాథూర్ ప్రాంతాల్లో మరణాల సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు గుర్తించి, ఈ మూడు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.శిశు మరణాలను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి నివేదికను స్పష్టంగా సమర్పించాలని అధికారులకు సూచించారు. అలాగే, నివారించగలిగిన, నివారించలేని మరణాల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఒక్క శిశువు మరణించకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ వినోద్ కుమార్ , జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద, మెడికల్ ఆఫీసర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్య నేరం

– జిల్లా సంక్షేమ అధికారిణి సునంద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

లింగ నిర్ధారణ కోసం పరీక్షలు చేయించుకోవడం చట్టరీత్య నేరమని జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద అన్నారు. గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జోగుళాంబ గద్వాల్ జిల్లా మహిళా సాధికారిక కేంద్రంలో బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పీసీపీఎన్‌డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఆరోగ్య సమస్యల కోసం పరీక్ష చేయించుకోవాలన్నారు. లింగ నిర్ధారణ ద్వారా ఆడ బిడ్డల భ్రూణహత్యలకు దారి తీస్తుందన్నారు. ఆడపిల్లల పట్ల సామాజిక వివక్ష, కుమారుల పట్ల ప్రాధా న్యత కారణంగా దేశంలోని పురుషుల పట్ల లింగ నిష్పత్తిని వక్రీకరిస్తూ వివిధ రూపాల్లో ఆడ భ్రూణహత్యలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మగబిడ్డ పుట్టే వరకు కుటుంబాలు నిరంతరం పిల్లలను ఉత్పత్తి చేసే ధోరణి ఉందని, గర్భం దాల్చడానికి తర్వాత తల్లి ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం తిసుకోవాలన్నారు. ఒత్తిడీకి లోను కాకుండా, ఉపవాసాలు ఉండరాదని, అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టంపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర సమన్వయకర్త జ్యోత్స్న, సఖి సెంటర్ సిబ్బంది శోభ, జిల్లా బాలల సంరక్షణ విభాగం సురేష్, చైల్డ్ లైన్ దస్తగిరి, ఆసుపత్రి సిబ్బంది, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ




నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం నారాయణపేట మండల పరిధిలోని బొమ్మన్ పాడు గ్రామం జెడ్పీ హెచ్ఎస్‌లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై నర్వ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాముడుమాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి రోడ్డు భద్రత నియమాలపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికనుగుణంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని అన్నారు. పాఠశాలలో చదువుని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని, ఈ సమయంలో బాగా చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. మంచి ఉద్యోగం వస్తే జీవితాంతం సుఖపడతారని , లేకపోతే జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని అన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని, ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని , సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని , చాలామంది ఇప్పుడు రీల్స్ చేస్తూ సమయాన్ని వృథా చేసుకోవడం జరుగుతుందని , సెల్ ఫోన్ ని కొత్త కొత్త నూతన విషయాలు తెలుసుకోవడానికి, నాలెడ్జ్ పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలి కానీ అనవసరంగా రీల్స్ చూస్తూ, చేస్తూ కాలాని వృథా చేసుకోరాదని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేవారు చాలామంది పేద, మధ్యతరగతి విద్యార్థులేనని, బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల కడుపు నింపండి : టీయూసీఐ

నవతెలంగాణ - మక్తల్

మున్సిపల్ కార్మికులకు పాలకులు సన్మానాలు చేయడం సలాములు కొట్టడం కాదు వాళ్ల కుటుంబాన్ని పోషించుకోవడానికి కనీస వేతనం అమలు చేయాలి టీయూసీఐ జిల్లా అధ్యక్షులు , తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిరణ్ అన్నారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రెజిస్ట్రేషన్ నెం హెచ్ -96 అనుబంధం టి యు సి ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జి రాజు అధ్యక్షత వహించగా టీయూసీ ఐ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిరణ్ , తెలం గాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలిమి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్లు 129 మున్సిపాలిటీలలో దాదాపు 60 వేల మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పని చేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, అత్యున్నత న్యాయస్థానం తీర్పును అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి కానీ మూడవసారి కేంద్రంలో అధికారం కు వచ్చిన మోడీ దీని అమలు గురించి కనీసం నోరు కూడా మెదపడం లేదన్నారు. 2025 సంవత్సరంలో కార్మికులు సంఘవిభేదాలు పక్కన బెట్టి ఐక్యత రెగ్యులరైజ్ కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. మున్సిపాలిటీలలో పనిచేస్తున్న నాన్ మాస్టర్ రోల్ కార్మికులను చట్టబద్ధంగా రెగ్యులర్ చేయాలని, కొన్ని మెలికలతో రెగ్యులర్ చేయడం లేదని, అత్యంత అపరిశుభ్రమైన పనులు మునిగి తేలుతున్న కార్మికులకు నెలల తరబడి సభ్యులు నూనెలు బట్టలు కూడా ఇవ్వకు ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సేఫ్టీ కిట్స్ కూడా ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ వార్షిక బడ్జెట్లో మునిసిపల్ కార్మికులకు కేటాయించినటువంటి నిధులు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. వెంటనే కార్మికులకు రావాల్సిన నూనె, సబ్బు లు, చెప్పు లు, సేఫ్టీ కిట్స్ ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులకు



వారాంతపు సెలవులు జాతీయ సెలవులు పండగ సెలవు దినాలను అమలు చేయాలని కోరారు. కార్మికులు ఆందోళనలకు వెళ్లే విధానాలు అవలంబించొద్దని హెచ్చరించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ ఖాదర్ ఖాన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగన్న, ఆశన్న, రవి, బండారి బాలు,జి కృష్ణయ్య, మహేశ్వరమ్మ, శంకరమ్మ, సుజాత, ఆకాశ్, హన్మంతు, రామలింగం, వెంకటేష్,డి నర్సింలు, బండారి మల్లేష్, మారుతి, మారెప్ప జగ్గలి బాబు, జగ్గలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తంగడిగి గ్రామానికి బస్సు నడపాలి

– మక్తల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తంగిడి నాగరాజ్

నవతెలంగాణ - క్రిష్ణా

కృష్ణ నుంచి తంగడిగి మీదుగా కుసుమూర్తీ వరకు ఆర్టీసీ బస్సు నడపాలని మక్తల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తంగిడి నాగరాజ్ నారాయణపేట ఆర్టీసీ డిపో డిప్యూటీ సూపరింటెండెంట్ వాజిద్‌కు గురువారం వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గతంలో కరోనాకు ముందు ఈ గ్రామాలకు బస్సులు నడిపేవారని అన్నారు. కృష్ణ గ్రామంలో రాత్రి బస చేసే బస్సును తంగడిగి గ్రామ మీదుగా కుసుమూర్తి గ్రామానికి వెళీ అక్కడే రాత్రి బస చేసి మరుసటి రోజు ఉదయం నుంచి బస్సును నడపాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తంగడిగి,

కుసుమూర్తి గ్రామాలకు బస్సును నడపడానికి తాను సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడంతో ఈ దినం స్వయంగా

ఎమ్మెల్యే ఇచ్చిన విజ్ఞప్తి పత్రంతో డిపో సూపరింటెండెంట్‌కు అందించినట్లు తెలిపారు, సానుకూలంగా స్పందించిన అధికారులు ఫిబ్రవరి 1 లేదా 2 తేదీ నుంచి గ్రామానికి ఉదయం సాయంత్రం బస్సు నడపడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు, ఇప్పటికైనా అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్సును నడిపించాలని కోరారు.

ఇరిగేషన్ శాఖకు భూముల అప్పగింత



నవతెలంగాణ - క్రిష్ణా

మండలంలోని ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భూములను రెవెన్యూ అధికారులు పంచనామ నిర్వహించి అప్పగించారు. గురువారం మండలంలోని గుడెబల్లూరు గ్రామ శివారులోని భూములను ప్రభుత్వం గత పది సంవత్సరాల కింద సంగం బండ హై లెవెల్ కెనాల్ కొరకు రైతుల నుంచి కొనుగోలు చేసిన భూములను సేకరించుకుంటున్నారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు.. మండలంలో గత రెండు రోజుల నుంచి రెవెన్యూ అధికారులు భూములను గుర్తించి సర్వే నిర్వహించి ఇరిగేషన్ శాఖకు అప్పగిస్తున్నారు. ప్రభుత్వం సంగం బండ రిజర్వాయర్ ప్రాజెక్ట్ నుంచి హై లెవల్ కెనాల్ ద్వారా మండల పరిధిలోని గుడెబల్లూర్ తదితర గ్రామాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఆయా గ్రామాల రైతుల నుంచి భూమి సేకరించి భూములు కోల్పోయిన రైతు ఖాతాలకు డబ్బులు జామచేసింది. దీంతో పెండింగ్‌లో ఉన్నా సంగం బండ హై లెవల్ కెనాల్ భూములను కలెక్టర్ సర్వే చేయాలనే ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు రైతులు వద్ద పంచనామా నిర్వహించి భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వేలో తహసీల్దార్ బి వెంకటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డి, డీఐఏ సర్వేయర్ తాను, డీఈ సతీష్ కుమార్, ఏఈఈ వెంకటేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం



నవ తెలంగాణ - ఊట్కూర్

మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మండలంలోని బీ ఆర్ ఎ స్ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వారు చూపిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి , సుధాకర్ రెడ్డి , తిరుపతి గౌడ్ రామ్ రెడ్డి, లింగప్ప, భాస్కర్ రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి 62వ జన్మదినం పురస్కరించుకొని గురువారం మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో చిట్టెం రామోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్ ,రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి హైస్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

– బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేవలం ఫీజుల పేరుతో వ్యాపారం చేస్తూ, ఫీజుల విషయం లో విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్న అయిజలోని కృష్ణవేణి హైస్కూల్ గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. స్కూల్లో 2వ తరగతి చదువుతున్న విరాట్ అనే విద్యార్థినిని తీవ్రంగా చితకబాధడం చాలా బాధాకరం అన్నారు. తక్షణమే కలెక్టర్ చర్యలు తీసుకుని ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ లలో నాణ్యమైన విద్యను అందించకుండా, సరైన సదుపాయాలు సౌకర్యాలు కల్పించకుండా కేవలం ఫీజుల పేరుతో విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే ఆ విద్యార్థి తల్లి అయిజ మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు.ఆ మండల ఎంఈఓ , డీఈఓ లు స్పందించి యజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు ఎంఈఓ ప్రైవేట్ స్కూల్లో విజిట్ చేసి విద్యా ప్రమాణాలపై తనిఖీ చేయకపోవడం శోచనీయమని అన్నారు. భవిష్యత్తులో జిల్లా కలెక్టర్ ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ లో కాని ,బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ట్రైనింగ్ పొంది టెట్లో ఎలిజిబిలిటీ సాధించిన వారికి మాత్రమే ప్రవేశాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, పేరుకే కార్పొరేట్ స్కూల్ తప్పా వాటిలో నాణ్యమైన విద్యా ప్రమాణాలు లేని కారణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందక భవిష్యత్తులో ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తక్షణమే జిల్లాలో విద్యా ప్రమాణాలు లేని స్కూళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, టౌన్ మాజీ ప్రెసిడెంట్ కురువ వీరేష్, మాధవ్, పరుశ రాముడు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనుగడ తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా.. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని చింతలపేటలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ శాంతికి మార్గదర్శి గాంధీ అని దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశం అంతటిని అహింసా మార్గంలో ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్ర్యాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహించి తన చివరి శ్వాస వరకు శాంతి, అహింసా మార్గాలను ప్రచారం చేశారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని, గ్రామ పంచాయతీలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నేటి యువత గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైంది : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరగబోయే లక్షడప్పులు -వెయ్యి గొంతులు సన్నాహక కళా ప్రదర్శన విజయవంతానికి తనవంతు మద్దతుగా ఎమ్మెల్యే బండ్ల. కృష్ణమోహన్ రెడ్డి చేతులమీదుగా ఎమ్మార్పీఎస్ నాయకులకు డప్పులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణకి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ ఎస్సీ 59 ఉపకులాలు ప్రజలకు విద్యా, ఉద్యోగ పరంగా రిజర్వేషన్‌లు దక్కాలని, మందకృష్ణ చేపట్టిన ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ కాలం నుంచి ఇప్పటివరకు అనునిత్యం పోరాడుతూనే సుప్రీంకోర్టులో విజయం సాధించారని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ ఫలాలు అమలుపరచాలని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ నుంచి అంబేద్కర్ సచివాలయం వరకు చేపట్టిన లక్షడప్పులు.. వెయ్యి గొంతులు సన్నాహక కళ మహా ప్రదర్శన విజయవంతం కోసం తనవంతుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉంటానని అన్నారు. అణగారిన కులాల అభివృద్ధికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కల్పించిన న్యాయబద్ధమైన రాజ్యాంగ ఫలాలు అందేవరకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్ మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్‌నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

వేరుశనగకు మద్దతు ధర కల్పించాలి

• బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వేరుశెనగకు కనీస మద్దతు ధర కల్పించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం గద్వాల వ్యవసాయ మార్కెట్‌ను ఆయన సందర్శించి వేరుశనగ రైతులతో మాట్లాడారు. గద్వాల జిల్లాలో అధిక సంఖ్యలో వేరుశెనగ పండించే రైతులు ఉన్నారని, పండించిన పంటను మార్కెటుకు తీసుకువస్తే వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులు మాత్రం రైతులకు కనీస మద్దతు ధరను తెలియజేయకుండా ఇక్కడ ఉన్న అధికార పార్టీ నాయకులతో, దళారులతో కలిసి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.కమిషన్ ఏజెంట్లతో కుమ్మక్కై రైతులకు చెందాల్సిన పంట లాభాన్ని నొక్కేస్తూ వారికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తూ వారి పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేరుశెనగకు (ఎంఎస్పీ) కనీస మద్దతు ధర రూ.6783 గా ఉంటే మార్కెట్లో మాత్రం ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎంఎస్పీ కంటే ఎక్కువ ధరలను ఇచ్చి, రైతులను ఆదుకుందని తెలిపారు.ఒకవేళ ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన రైతుల పక్షాన పోరాడతామని, వేరుశెనగను మార్కెట్లో కనీస మద్దతు ధరకు కానీ అధిక ధరలకు కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ సెక్రటరీని, సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు బాసు హనుమంతు, ప్రతాప్ రెడ్డి, మోనేష్, దానం, అనంతపురం భీచు పల్లి, నీలాహళ్లిరేలంగి, నీలాహళ్లి నరసింహులు, రాము తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి రహిత ..
భారతదేశనిర్మాణానికికృషిచేయాలి: ఏఎన్ఎం



నవతెలంగాణ -మల్దకల్

ప్రపంచ కుష్టువ్యాధి దినోత్సవం సందర్భంగా మండలంలోని అమరవాయి గ్రామంలోని గాంధీచౌక్ వద్ద గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం గౌసియా పాల్గొని కుష్టువ్యాధి బాధితులకు మద్దతుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రమాణం చేశారు. "నా కుటుంబంలో, పొరుగువారిలో లేదా కమ్యూనిటీలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉంటే, లేదా తాకినప్పుడు నొప్పి తెలియకపోతే, లేదా కుష్టు వ్యాధి వల్ల అంగవైకల్యం ఏర్పడినట్లయితే, వారిని సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పూర్తి చికిత్స పొందేలా సూచనలు అందిస్తాను." అలాగే, కుష్టు వ్యాధి గ్రస్తులను తన కుటుంబ సభ్యులుగా భావించి ప్రేమతో చికిత్స అందిస్తానని, వారికి ఏవిధమైన వివక్ష చూపకుండా ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తానని అన్నారు. కుష్టువ్యాధి పూర్తిగా నయం చేయవచ్చని, తొందరగా గుర్తించి చికిత్స అందించి అంగవైకల్యాన్ని నివారించవచ్చని వివరించారు. అంతేగాక, కుష్టు వ్యాధిపై సమాజంలో అపోహలను తొలగించేందుకు కృషి చేస్తానని, మహాత్మా గాంధీ కలలు గన్న విధంగా భవిష్యత్‌లో కుష్టువ్యాధి రహిత భారతదేశ నిర్మాణానికి తనవంతు బాధ్యత నిర్వహిస్తానని ప్రతిజ్ఞ చేశారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలకు..
సీసీ కెమెరాలను నిషేధించండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర నాయకత్వం నిర్ణయం మేరకు వచ్చే నెల మూడో తేదీ నుంచి జరిగే ప్రాక్టికల్స్ పరీక్షలకు సీసీ కెమెరాలు ఏర్పాటుకు నిరసనగా ప్రైవేట్ కళాశాలలో సెంటర్లు ఇవ్వడం కుదరదని గద్వాల టీపీజేఎంఏ తరఫున డీఐఈఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యమంలో జిల్లా యాజమాన్య అధ్యక్షులు శివ శంకర్, రాష్ట్ర కమిటీసభ్యుడు అప్సర్ పాషా, జిల్లా యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన.. కేంద్ర మంత్రి క్షమాపణ చెప్పాలి

• ప్రజాసంఘాల నాయకులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని సిపిఐ ఆఫీసులో అఖిలపక్షం ఆధ్వర్యంలో గద్దర్ ప్రజా యుద్ధనౌక , ప్రజాస్వామిక స్వప్నికుడు అయిన గద్దర్‌కి అవార్డు విషయంలో అనుచితవాక్యలు చేసిన కేంద్ర సాయం మంత్రి బండి సంజయ్ తీరును నిరసిస్తూ ఆయన అవార్డులో మీరు ఇవ్వడమేంది ప్రజలే ఆయన అవార్డులో ఆయన త్యాగాన్ని, పోరాటాన్ని ఆయన చేసిన అధ్యక్ష ప్రజలకు సేవకు అలా రంగానికి ఐక్య రంగానికి గుర్తింపుగా గౌరవంగా కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలి కానీ ఈ వ్యాకల ధార వాళ్ళ మనువాద భావజాలం బయట పెట్టుకోవడం సరైంది కాదని , కేంద్ర ప్రభుత్వం స్పందించి కేంద్రమంత్రిపై ఖండిస్తూ ప్రకటన చేయాలి లేదా ఆయనను బర్తరఫ్ చేయాలని , తెలంగాణ సమాజానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ప్రభాకర్ సార్ తెలంగాణ ప్రజా ఫ్రంట్, ఆంజనేయులు సీపీఐ , నరసింహ సీపీఐ(ఎం), వాల్మీకి , కోళ్ల హుస్సేన్ బాహుజన రాజ్యసమితి, గోపాలరావు రైతాంగ సమితి నాయకులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కుష్ట వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి, అమరవీరుల స్మారక దినోత్సవంలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కుష్ట బాధితులకు వివక్ష లేకుండా ప్రేమ తో సేవ చేయాలని, సమాజంలో వ్యాధిపై అపోహలను తొలగించి అవగాహన పెంచాలని అన్నారు. మహాత్మా గాం ధీ ఆశయాలను గౌరవిస్తూ, కుష్ట వ్యాధి బాధితులకు మద్ద తుగా, వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడానికి ప్రతిజ్ఞ గావించారు. సమాజంలో ఎవరైనా చర్మంపై స్పర్శ కోల్పోయి మచ్చలు కలిగి ఉంటే, వాటిని తాకినప్పుడు నొప్పి కలగనప్పుడు దానిని కుష్ఠ వ్యాధిగా నిర్ధారించాలన్నారు. కుష్టు వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వ్యక్తులు ఉంటే, వారిపట్ల శ్రద్ధ వహించి వారికి సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలో పూర్తి చికిత్స తీసుకునేలా సూచనలు అందించాలన్నారు. వ్యాధిగ్రస్తులను సొంత కుటుంబ సభ్యుల్లాగా భావించి, వారికి అవసరమైన సల హాలు అందించి చికిత్సలు అందేవిధంగా కృషి చేయాలని తెలిపారు. వారిపట్ల ఎలాంటి వివక్ష చూపరాదని, ఆత్మ గౌరవాన్ని భంగం కలిగించకుండా వారితో ప్రవర్తించాలని కోరారు. కుష్ఠ వ్యాధి పూర్తిగా నయం చేయదగినదని, సకాలంలో చికిత్సపొందితే అంగవైకల్యాన్ని నివారించ వచ్చు న్నారు. కుష్ఠ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన పెంచే విధంగా సందేశాలను విస్తృతంగా ప్రచారం చేస్తాను. మహాత్మా గాంధీ కలలు గన్నవిధంగా భవిష్యత్తులో కుష్ఠ వ్యాధి రహిత భారతదేశనిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

అమరవీరుల అడుగుజాడల్లో నడవాలి : ఎస్పీ

అమరవీరుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎస్పీ టీ శ్రీనివాస రావు అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన మహనీయులను స్మరిస్తూ ఎస్పీ టీ శ్రీనివాస రావు రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన మహనీయులను స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎస్పీ కార్యాలయ అధికారులు, సిబ్బంది తో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి స్వాతంత్ర్యం ఆనాటి వీరుల అసమాన త్యాగఫలం అని, దేశ స్వాతంత్ర్యం కొరకు త్యాగాలు చేసిన అమర వీరులకు ఎల్లవేళలా స్మరిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు . ప్రతి ఒక్కరూ శ్రమించడం, సేవా దృక్పథం, ఆధ్యాత్మికత మన జీవితంలో ప్రధానాంశాలు ఉండాలని సూచించారు . దేశ స్వాతంత్ర్యం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరును స్మరించుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు వారికి రెండు నిమిషాలపాటు మౌనం పాటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్ కుమార్, ఎస్పీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగేందర్, నయీం, ఎస్ఐలు రజిత, సుకూర్, డీసీఆర్‌బీ, ఐటీ, ఎస్బీ, కమ్యూనికేషన్, అడ్మినిస్ట్రేషన్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.





చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు అందజేశారు. గద్వాల మండలానికి చెందిన 31 మందికి లబ్ధిదారులకు రూ.9 లక్షల 82 వేల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జీ. వేణు గోపాల్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకట్రా ములు, మాజీ సర్పంచ్లు అశోక్‌రెడ్డి, వాసు పాల్గొన్నారు.





రైతుబీమా చెక్కు అందజేత..

కేటీదొడ్డి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన రైతు లక్ష్మన్న అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన కుటుంబ సభ్యులైన భార్య అంజనమ్మకు రైతు బీమా కింద రూ. 5లక్షల చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించి రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్ , బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డబ్బులు బ్యాంక్‌లో డ్రా చేసుకొని బైక్ పై వస్తున్న వ్యక్తి అటెన్షన్‌ని డైవర్షన్ చేసి రూ. లక్ష నగదు దొంగలించిన ఇద్దరు దొంగలను శాంతినగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. లక్ష నగదు, యూనికాన్ బైక్ స్వాధీనం.

కేసు వివరాలు..

21.01.2025న బాలా సాహెబ్‌తండ్రి లేట్ గోకర్ సాహెబ్, 70 సంవత్సరాలు కులం ముస్లిం, వృత్తి -వ్యవసాయం, గ్రామం మద్దూరు మానోపాడు మండలంకు చెందిన వ్యక్తి శాంతినగర్‌లోని యూనియన్ బ్యాంకులో వారు కుదువ పెట్టుకున్న బంగారంను విడిపించుకోవడానికి లక్ష రూపాయలు తీసుకొని బైక్‌పై బ్యాంక్ కు వెళ్లగా బ్యాంకు అధికారులు టెక్నికల్ సమస్య ఉన్నదని చెప్పగా తను తిరిగి ఇంటికి వెళ్దామని దాదాపు మధ్యాహ్నం 12:10 గంటల సమయంలో ఒక షాపు ముందు బైక్ ఆపి ఉండగా అదే సమయంలో ఒక వ్యక్తి బైక్ పై వచ్చి అడ్రస్ అడగగా తాను ఆ వ్యక్తికి అడ్రస్ చెప్తుండగా మరొక వ్యక్తి తన వెనక నుంచి బైకు వద్దకు వచ్చి బైక్ ట్యాంక్ కవర్ లో ఉన్న లక్ష రూపాయలను తీసుకొని వెళ్తుండగా పట్టుకోవడానికి ప్రయత్నించగా నిందితుడు తప్పించుకుని ఫిర్యాదిని అడ్రస్ అడిగిన వ్యక్తి బైక్ పై ఎక్కి ఇద్దరు కలిసి పరారయ్యారైన సంగటనపై చర్య తీసుకొని న్యాయం చేయాలని బాదితుడు ఫిర్యాదు చేశారు. శాంతి నగర్ ఎస్సై క్రైమ్ నం 07/2025 %u/s 303(2) బీఎస్ఎన్‌గా కేసు నమోదు చేశారు.

ముద్దాయిల వివరాలు..

ఏ -1 పిట్ల శివకుమార్‌తండ్రి లేట్ బాబు, వయస్సు40 సంవత్సరాలు, కులం ఎరుకలి, వృత్తి డ్రైవర్, నివాసం తిప్ప కాలనీ, బిట్రగుంట గ్రామం, కావలి, పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఏ -2 (మైనర్)

గతంలో నమోదు అయిన కేసుల వివరాలు.

ఏ -1, ఏ -2 లు కలిసి తేదీ 23.01.2025న నల్గొండ జిల్లా హుజూర్ నగర్. ఇలాగే ఒక వ్యక్తి అటెన్షన్ ని డైవర్షన్ చేసి బైక్‌లో ఉన్న ఉన్న రూ. 1 లక్ష 40 వేలను అపహరించగా హుజూర్ నగర్ లో కేసు నమోదైంది.

జూన్ నెలలో ఏ -1 కావలి దగ్గర ఫ్యామిలీ దాబా వద్ద నిఘా ఉంచి ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ఎక్కి బ్యాగులో నుంచి బంగారు వస్తువులు దొంగలించిన విషయంలో కావలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

నేరం చేసిన విధానం..

ఏ -1ఆటో నడపడం ద్వారా వచ్చే ఆదాయం సరిపోక సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తన కొడుకు (మైనర్) ఏ -2తో కలిసి ఎలాగైనా డబ్బులు సంపాధించాలని నిర్ణయించుకుని 20.01.2025 న యూనికాన్ బైక్ పై బయలుదేరి 21.01.2025న దాదాపు ఉదయం 12:00 గంటల ప్రాంతంలో శాంతినగర్ టౌన్‌కు వచ్చి యూనియన్ బ్యాంక్ వద్ద ఉండగా అక్కడ ఫిర్యాది కవర్లో డబ్బులు పెట్టుకుని బ్యాంకులో నుంచి బయటకు వచ్చి తన బైకు పెట్రోల్ ట్యాంక్ కవర్లో డబ్బుల కవరు పెట్టుకొని వెళ్తుండగా, నిందితులు ఫిర్యాదుని అనుసరిస్తూ బైకుపై అతడి వెనకాల కొంత దూరం వెళ్లగా మధ్యాహ్నం 12:10 గంటల సమయంలో ఒక జ్యూవలరీ షాప్ ముందు బైకును ఆపుకొని ఉండగా నిందితుడి కొడుకు (ఏ-2 మైనర్) బైక్ మీద కూర్చొని ఫిర్యాదితో అడ్రస్ అడుగుతూ అతనితో మాట్లాడుతూ ఉండగా వెంటనే ఏ-1 ఫిర్యాది వెనకాల నుంచి బైక్ వద్దకు నడుచుకుంటూ వెళ్లి బైక్ పెట్రోల్ ట్యాంక్ కవర్‌లో ఉన్న డబ్బుల కవర్‌ను దొంగలించుకొని వచ్చి బైకు ఎక్కి అక్కడి నుంచి తపించుకొన్ని అలంపూర్ చౌరస్తా మీదుగా కర్నూల్ వైపు వెళ్లడం జరిగింది.

నేరంను చేదించిన విధానము..

జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. వై.మోగిలయ్య, డీఎస్పి గద్వాల స్వీయ పర్యవేక్షణలో టాటాబాబు సీఐ శాంతినగర్, సంతోష్ ఎస్సై శాంతినగర్ పీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక, నైపుణ్యంఆదారంగా నిందితులను గుర్తించి నమ్మదగిన సమాచారం మేరకు.. నిఘా ఉంచగా వారు మళ్లీ దొంగతనాలు చేసేందుకు శాంతి నగర్ వస్తుండగా మద్దూరు స్టేజి సమీపంలో గురువారం ఉదయం 09:30 గంటల సమయంలో శాంతి నగర్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి ఒక యునికాన్ బైక్, రూ.100,000/- రూపాయల నగదు స్వాదినం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన సిబ్బంది ప్రసాద్ పీసీ 2520, నబీరసూల్ పీసీ - 2642 ని ఎస్పీ ప్రత్యేకంగా అభినంధించారు.

కాంగ్రెస్ 420 హామీల అమలుపై గాంధీ విగ్రహానికి వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు.. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యాక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువవిజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 420 హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి వచ్చి నేటికి 420 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఈ అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కళ్లు తెరిపించి బుద్ధి ప్రసాదించాలని కోరారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈరోజుకి 420 రోజులు పూర్తిచేసుకుందని, మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రనిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారన్నారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి ప్రజలను మోసగించారన్నారు..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదని, మోసపోయిన ప్రజల తర పున పోరాటం చేస్తే 8 నెలలకు కొంద రికి మాత్రమే రుణ మాఫీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసాకు రూ.15 వేలు, రైతు కూలీ లకు రూ.12 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతు భరోసా రూ. 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26, ఇప్పుడు మళ్లీ మార్చి 31 కి అంటున్నారన్నారు. గురుకులాల్లో కాంగ్రెస్ ప్రభు త్వం నిర్లక్ష్యం కారణంగా కల్తీ ఆహారం తిని 55 మందికిపైగా విద్యార్థులు దుర్మరణం చెందారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు, మోనేష్, ప్రతాప్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, దానం, అనంతపురం బీచుపల్లి, నీలహళ్లి రేలంగి, నీలిపల్లి నరసింహ్మా, గంజిపేట రాజు, సద్దలోనిపల్లి రాము, ఎర్రవల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలను అమలు చేయాలి : బీఆర్ఎస్వీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవపల్లయ్య డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు - 420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఐజ పట్టణంలో మహాత్మాగాంధీకి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడారు. ఓ మహాత్మా..ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు.. ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు. చేతకాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించు.. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానో దయం కలిగించు.. ఓ మహాత్మా...మీ అడుగు జాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పథంలో నడిపించాం.. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యాచరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తామంటే ఊరుకోబోమని అన్నారు. అధికార పార్టీపై ఒత్తిడీ తీసుకొస్తామని, ఆ పార్టీ మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేసేవరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, టౌన్ ప్రెసిడెంట్ మాల వీరేష్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ కురువ వీరేష్, వెంకటేష్, మాధవ్, పరుశ రాముడు, ఏలీయా, రంజిత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

• కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్

నవతెలంగాణ - మల్దకల్

గాంధీజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ పేర్కొ న్నారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సంద ర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మాజీ జెడ్పీచైర్పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ సరితమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్‌లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ అహింసా , సత్యాగ్రహాలే ఆయు ధా లుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ , స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహా నాయకుడు , సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, గాంధీజీ చూ పిన అహింసా మార్గంలో అంతా నడవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్‌నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.



తల వెంట్రుకలు వితరణ

జోగులంబగద్వాల :

క్యాన్సర్ రోగుల పట్ల తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. హైద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మద తను ఎంతో మమకారంగా పెంచు కున్న తన శిరోజాలను కత్తిరించి హైదరాబాద్ హె యిర్ డొనేషన్ సెంటర్ వారికి విరాళంగా అందిం చారు. క్యాన్సర్ రోగులకు కావాల్సిన విగ్గు తయారీకి అవసర మయ్యే తల వెంట్రుకలు దానంగా అందజేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

6

ఉమ్మడి మహబూబ్‌నగర్

శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- **డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి**

నవతెలంగాణ-నవాబ్‌పేట

యువత స్వయం ఉపాధితో ఎదగాలని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దర్పల్లి గ్రామంలో రాజేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి ఫోటో స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత నేటి సమాజంలో స్వయం ఉపాధితో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని సూచించారు. ఫోటో స్టూడియోను ప్రారంభించి యువకుడిని అభినందించారు ప్రభుత్వం తరపున స్వయం ఉపాధితో ఎదుగుతున్న యువతకు తగిన ప్రోత్సాహకాలు భవిష్యత్తులో లబ్ధి చేకూరే విధంగా అవకాశాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు రాజశేఖర్, రవీందర్ రెడ్డి, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.



'రైతులను మోసం చేయడం తగదు'

- **మండల నాయకులు దుగ్గపురం యాదయ్య**

నవతెలంగాణ-వెల్దండ

రైతు భరోసా విషయంలో రైతులను మోసం చేయడం ప్రభుత్వానికి తగదని మండల నాయకులు దుర్గపురం యాదయ్య అన్నారు. గురువారం వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా ప్రతి ఎకరానికి, ప్రతి రైతుకు ఇస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను మరిచి రైతులను ఇబ్బందుల గురిచేస్తుందన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఉండడానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని రైతు భరోసా అందించడం ఏంటని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వమని,సంక్షేమ పథకాలను అందరికీ అందేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు.

అకారణంగా దుర్భషలాడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

- **మండల శివమాలదారులు**



నవతెలంగాణ - ఊర్కొండ

ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన ఆరేడ్ల అశోక్ రెడ్డి శివమాల ధరించి మండల దీక్షలో ఉండగా అదే గ్రామానికి చెందిన నర్సిరెడ్డి దుర్భాషలాడాడని అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మండల శివమలదారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలిపి ఫిర్యాదు చేశారు. మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఆంజనేయస్వామి రథోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారంటూ విలేఖరిగా ఆయన పత్రికల్లో రాయడం జరిగింది. అందుకు ఉద్దేశపూర్వకంగా పత్రిక విలేకరి అయిన అశోక్ రెడ్డినీ స్వామి మాల ధరించి ఉన్నా కూడా అదే గ్రామానికి చెందిన ముచ్చ నర్సిరెడ్డి దుర్భాషలాడుతూ పత్రికలలో రాయలేని భాషలో ఫోన్‌లో దుర్భాషలాడాడు. అతను గతంలో ఆలయం చైర్మన్‌గా విధులు నిర్వహించిన వ్యక్తి హైందవ సమాజం పట్ల దురుసుగా ప్రవర్తించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణిస్తున్నామని పేర్కొన్నారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతటితో కాకుండా స్వామి మాల ధరించిన వ్యక్తికి క్షమాపణ చెప్పే వరకు దశలవారీగా శివమాలదారులం ఉద్యమాన్ని నడుపుతామని తెలిపారు.

మతోన్మాద బీజేపీకి తొత్తుగా మారిన మందకృష్ణ మాదిగ

- **మాల మహానాడు జిల్లా కార్యదర్శి పబ్బతి అజయ్ కుమార్**

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గొప్పగా చెప్పుకునే మంద కృష్ణ మాదిగ మతోన్మాద పార్టీ బీజేపీకి తొత్తుగా మారి మాలల, మాదిగల మధ్య చిచ్చు పెడుతూ ఐక్యంగా ఉన్న మాల మాదిగలను 30ఏండ్లు మాదిగ సోదరుల మెదళ్ళలో మాలలు తమకు అన్యాయం చేశారాని లేని పోనీ అపోహలు సృష్టించి ఎంతో ఆప్యాయంగా గ్రామాల్లో ఉంటే మాదిగ సోదరులను తన రాజకీయ లాభం కోసం తోటి అంటరాని కులానికి చెందిన మాలలను శత్రువులుగా చిత్రికరించి మతోన్మాద బీజేపీకి బానిసగా మారిపోయిన మంద కృష్ణ తన వైఖరి మార్చుకోవాలని మాల మహానాడు జిల్లా కార్యదర్శి పబ్బతి అజయ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణలోని ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో మాదిగలే మాలల కంటే ఎక్కువ లబ్ధి పొందారని కానీ ఏనాడూ మాలలు మాదిగ సోదరులపైన విషం కక్కలేదు. కానీ మందకృష్ణ మొత్తం బీజేపీ పార్టీ కి అమ్ముడుపోయి దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి తాను ఒక్కడు మాత్రమే లబ్ధి పొందారన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులుగా, అచ్చంపేట్ ఎమ్మెల్యేగా మాదిగలే ఎక్కువ కాలం పనిచేశారని, ఈ విషయం మరిచిపోయి నేడు మాదిగలు అన్యాయం అయ్యారని మందకృష్ణ మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా మనసు మార్చుకుని అన్నదమ్ముల్లా ఉన్న మాదిగల మాలలను విడదీయ వద్దని నీ స్వార్థం కోసం మా బంధాల మధ్య విభేదాలు దేవద్దని అన్నారు. కలిసి ఉంటే కలదు సుఖమని సామెతను గుర్తు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలి

- **నాగర్‌కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్**



నవతెలంగాణ-బిజినేపల్లి

అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా మాయ మాటలతో మభ్య పెట్టి పభం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగి ప్రజలకు క్షమాపణ చెప్పాలని నాగర్‌కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఎన్నికల ముందు అధికార దాహంతో 420హామీలు గుప్పించి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులు హామీలన్ని గాలికి వదిలేశారని ఏద్దేవా చేశాడు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, రూ.4 వేల ఫించన్, రూ.15 వేల రైతు భరోసా, మహాలక్ష్మి కింద రూ.2500, తులం బంగారం, అత్మీయ భరోసా ద్వారా భూమి లేని ప్రతి ఒక్కరికి రూ.12 వేలు వెంటనే అమలు చేసి చిత్తశుద్ధి నిరుపించు కోవాలన్నారు. అలవి కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అరకోర పథకాలను అమలు చేసి చేతులు దులుపుకోవడం ప్రజలు గమనిస్తున్నారని, రాబోయ్యే స్థానిక ఎన్నికల్లో ఓటు ద్వారానే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బత్తిని తిరుపతి రెడ్డి, రాదా తిరుపతి రెడ్డి, సురభి శేఖర్ రావు, మాజీ సర్పంచులు వంశీ నాయక్, అల్లోజీ, లింబ్యా నాయక్, మాజీ కోఆప్షన్ జహంగీర్, చంద్రారెడ్డి, ఐల రవీందర్ రెడ్డి, ఐల రవీందర్ రెడ్డి, శ్రీశైలం, రాజేందర్ గౌడ్, రాజు నాయక్, అనిల్ గౌడ్, సాకలి శ్రీను. సుదర్శన్ రెడ్డి, వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేట : అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేపటితో 420 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మహాత్మా గాంధీ వర్దంతి సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గురువారం మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహాత్మా గాంధీ విగ్రహనికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఓ మహాత్మా ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు ప్రభుత్వానికి దారి చూపించు ఈ సర్కారుకు బుద్ధి ప్రసాదించు ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించని అన్నారు. మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పథంలో నడిపించాం సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం తెలంగాణ రాష్ట్ర ముఖ చిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం కానీ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, నాయకులు స్వామి, మోహనచారి, కొత్త వెంకటేష్, ప్రశాంత్, సలావుద్దీన్, సైఫ్, రమాకాంత్, జంగయ్య, మల్లేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ భుజాన గొంగడి

- **మంద కష్ణ భుజాన తుపాకీ.**
- **ఇద్దరు నక్సలైట్ నాయకులే**
- **పద్మశ్రీ ఆవార్డుపై వివక్ష ఎందుకు**
- **సతీష్‌మాదిగ ఆగ్రహం**

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



ఒకరికి పద్మ శ్రీ ఆవార్డు ఇచ్చి, మరొకరి పై ఆగ్రహం ఇదెక్కడి న్యాయం బండి సంజయ్. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషన్ అవార్డుల విషయం లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పేర్లలలో గద్దర్, అందేశ్రీ లకు అవార్డు రాకపోవటాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అవార్డుల విషయం లో గద్దర్ కు అవార్డు ఇవ్వం అతడు నక్సలైట్, ఎంతో మంది బీజేపీ నాయకులను చంపాడు, రాజకీయ నాయకులను చంపాడు, అందుకే గద్దర్ కు అవార్డు ఇవ్వమని తీవ్ర స్వరంతో మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కష్ణ మాదిగ సైతం ఒకనాడు నక్సలైట్ గా భుజాన తుపాకీ వేసుకొని కామాండర్ గా ధర్మ సాగర్ దళంలో పనిచేసిన విషయం బండికి తెలయకపోవడం విచిత్రం. నక్సలైట్ బావజాలంతో ఉండిన మందకృష్ణకు ఎలా ఇచ్చారు పద్మశ్రీ అవార్డు. బండి సంజయ్ సమాధానం చెప్పాలి. గతంలో కిన్నెర మొగులయ్య కు మరియు సింధు కళాకారుడు గడ్డం సమ్మయ్య విరిద్దరూ దళితులే వీరికి పద్మశ్రీ అవార్డ్స్ వచ్చాయి, అప్పుడు ఎలాంటి కామెంట్స్ రాలేదు. ఇప్పుడు మంద కష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రటించిన వెంబడే... మాల కులానికి చెందిన గద్దర్ కు కూడ పద్మశ్రీ ఇవ్వాలి కదా...అనుకునే విదంగా ప్రస్తుతం ప్రచారం జరుగుతుంది, మాల మాదిగ ల మధ్య వైశమ్యాలు పెంచే విదంగా కేంద్రం ప్రభుత్వం కళాకారులపై వివక్ష చూపుతోంది. .గద్దర్ కు పద్మశ్రీ రాకపోవటానికి నక్సలైట్ అనేదే కారణం ఐతే మంద కష్ణ మాదిగ కూడ గతం లో నక్సలైట్, వీరిద్దరూ కూడ నక్సలైట్ ఉద్యమం నుంచి జనజీవన స్రవంతి లో కల్సి జీవిస్తు ఉద్యమాలు చేస్తున్నవాల్లేకదా వాళ్లే..మంద కష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించటం వెనుక బీజేపీ రాజకీయ లబ్ది పోందాలని చూడటం దారుణం. మరీ ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర అద్యక్ష పదవికి పోటీ పడుతున్న ఈటల రాజెందర్ నక్సలైట్ల ఉద్యమం నుండి వచ్చిన వాడే కదా. మరి ఆయనను బీజేపి లోకి ఎందుకు తీసుకున్నారు. మీ పార్టీలోకి నక్సలైట్లు మంచి వారైపోతారా.. అని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా పునరాలోచించి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన గద్దర్‌కు పద్మశ్రీ ఆవార్డు ఇచ్చి గౌరవించాలని కోరుతున్నాం. లేనిచో కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించాలి



నవతెలంగాణ -బాలానగర్

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు చెప్పండి సరిగా పాటించాలని సూచనలు ఉన్నప్పటికీ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడటం లేదు ఓరి ప్రమాదాలు తెచ్చుకుంటున్నారు. అంతేకా కుండా బాలికల బాలుర కూడా అనాలు ఇస్తున్నారు. కారులో వెళుతున్న ప్రయాణికులు యజమానులు సీటు బెల్టు పెట్టకుండా వెళుతున్నారు కోరి ప్రమాదాలు తెచ్చుకుంటున్నారని. జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం బాలా నగర్ పోలీసులు ఏర్పాటుచేసిన భద్రతా వారోత్స వాలకు హాజరయ్యారు. జాతీయ రహదారి నుండి పోలీస్ స్టేషన్ నుండి పెద్దాయపల్లి చౌరస్తా వరకు వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే హాజరయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. గుమ్మల వెంకటేశ్వర రెడ్డి. కె ఎస్ ఆర్ వెంకట్ రెడ్డి. హరి సింగ్ నాయక్. దత్తాత్రేయ. జడ్చర్ల సిఐ నాగార్జునగౌడ్, బాలానగర్ ఎస్సై తిరుపాజి ఉన్నారు.